

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 461 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 30 జూన్ 2025 | వెల : 4/-





# తెలంగాణ బీజేపీలో ఉత్కంఠ

- కొత్త నాయకుడెవరు?
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపికకి నోటిఫికేషన్ విడుదల
- జూలై ఒకటో తేదీన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటన
- బీజేపీ పార్టీకి విధేయుడిగా ధర్మపురి అరవింద్‌కు గుర్తింపు ఉంది
- ఇక బీజేపీ అగ్రనేతలు మోదీ, అమిత్‌షాకు సన్నిహితుడిగాను ఆయన ముద్ర వేసుకున్నారు
- తెలంగాణలో బలమైన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నేత
- ఎంపీలు ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్ మధ్యే పోటీ
- అధ్యక్ష పదవిపై బయటికి చెప్పకపోయినప్పటికీ.. పార్టీలో ఇప్పటికే నిర్ణయం జరిగిపోయిందనే ప్రచారం

హైదరాబాద్

తెలంగాణ బీజేపీలో రాజకీయం ఆసక్తికరంగా మారింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరు అనే దానిపై పార్టీలో చర్చ నడుస్తోంది. బీజేపీ ఎంపీలు ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్ మధ్యే పోటీ ఉందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇక, జూలై ఒకటో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటన వెలువడనుంది. కాగా, నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపికకి నోటిఫికేషన్ విడుదల కానుంది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీనారాయణ నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. రేపు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. జూలై ఒకటో తేదీన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రకటన చేస్తారు. అయితే, తెలంగాణ బీజేపీ ప్రముఖంగా ఎంపీలు ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్ మధ్యే పోటీ ఉన్నట్టు తెలుస్తోంది. వీరిద్దరిలో ఒకరిని సారథ్య బాధ్యతలు వరించే అవకాశం ఉందనే చర్చ నడుస్తోంది. ఇదిలా ఉండగా..

- మిగతా3లో



## రెండు మూడు నెలల్లో శివకుమార్ సీఎం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్ హైకమాండ్‌కు ఇక్కడి పరిస్థితి గురించి తెలుసు
- ఆయనకు అవకాశం ఇవ్వడానికి సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటుంది

# తెలంగాణలోనూ బీజేపీదే అధికారం!

- అప్పటిలోగా దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం
- నిజామాబాద్‌లో జాతీయ పసుపుబోర్డు కార్యాలయం ప్రారంభించిన కేంద్రమంత్రి అమిత్ షా
- పసుపు రైతుల 40 ఏళ్ల కలను ప్రధాని మోదీ నెరవేర్చారని వ్యాఖ్య
- రైతులు పండించిన పసుపు భవిష్యత్‌లో ప్రపంచమంతా ఎగుమతి అవుతుంది
- పసుపుబోర్డు కార్యాలయం ఏర్పాటుతో స్థానిక రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయి
- ధరణి పోర్టల్, కాళేశ్వరం ఇలా అనేక అంశాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడింది
- కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంగా మార్చేసింది



నిజామాబాద్:

నలభై ఏళ్ల పసుపు రైతుల కలను ప్రధాని మోదీ నెరవేర్చారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన వినాయక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ పసుపు రైతుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పసుపు పంటకు నిజామాబాద్ రాజధానిలాంటిదని చెప్పారు. "నా చేతుల మీదుగా పసుపుబోర్డును ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నా. తెలంగాణకు పసుపు బోర్డు కోసం భాజపా ఎంపీలు ఎంతో పోరాడారు. దీంతో తెలంగాణకు పసుపుబోర్డు ఇవ్వడమే కాదు.. దానికి

- మిగతా3లో



## ఫలించిన 60 ఏళ్ల పోరాటం

- ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణలు తొలగించిన హైడ్రా
- 1961 నుంచి ఉన్న ఆక్రమణలను తొలగించడంతో 1533 గజాల విస్తీర్ణంలోని పార్క్ అందుబాటులోకి
- సాయి సారథినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు
- ఈ లేఅవుట్‌లో 6 రోడ్లను అభివృద్ధి చేసి.. పార్క్‌ను మాత్రం ఖాళీ చేయించలేదని జీహెచ్ఎంసీకి పలుమార్లు కాలనీ వాసులు ఫిర్యాదు



## 'ఉచిత ల్యాప్‌టాప్' పేరిట కొత్త మోసం.. జాగ్రత్త

- కేంద్రం హెచ్చరిక
- ప్రజలకు ఆశల్ని కల్పించేలా సైబర్ మాయా వలను విసిరి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసేందుకు కొత్త పన్నాగాలు
- తాజాగా దేశంలో విద్యార్థులందరికీ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ల్యాప్‌టాప్‌లను అందిస్తున్నట్లు మెసేజ్‌లు

### కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు

# బాధ్యత మాది కాదు




- "భాజపా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది
- ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ..
- ఇప్పుడు వాటిని అమలు చేయాలని భాజపాను అడుగుతోంది
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్

తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన చేసిన ప్రధాని మోదీ, కేంద్ర హెూ మంత్రి అమిత్‌షాకు తెలంగాణ ప్రజలు, రైతాంగం తరపున ధన్యవాదాలు తెలుపుతు న్నానని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాల యాన్ని అమిత్‌షా ప్రారంభించిన విషయం తెలిసిందే. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. నేషనల్ కో-ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్ లిమిట ెడ్‌ను కూడా తెలంగాణలో ఏర్పాటు చేస్తామ ని హెూంశాఖ మంత్రి ప్రకటించినట్లు తెలిపారు. నేషనల్ కో-ఆపరేటివ్ ఆర్గానిక్ లిమిటెడ్‌కి సంబంధించిన బ్రాంచ్ ఆఫీస్‌ను కూడా తెలంగాణలో ఏర్పాటు చేయబోతు న్నట్లు అమిత్‌షా వెల్లడించారని చెప్పారు. "భాజపా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు వాటిని అమలు

- మిగతా3లో




## మార్స్‌పై నీటి జాడలు!

- కీలక సమాచారం వెల్లడించిన నాసా క్యూరియాసిటీ రోవర్!
- మార్స్‌పై సైతం శాస్త్రవేత్తలో పరిశోధనలు చేపడుతున్న విషయం తెలిసిందే.
- నాసా క్యూరియాసిటీ రోవర్ తాజాగా మార్స్‌పై ఓ రహస్య ప్రాంతంలో తవ్వకాలు
- బృహస్పతి ఉపగ్రహమైన గానిమీడ్ భూగర్భంలో సముద్రం ఉండే అవకాశం ఉందని అంచనా

# కాంగ్రెస్‌లో 'కొండా' కల్లోలం

- ఆ పార్టీ ఎమ్మెల్యేల అత్యవసర భేటీ
- హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు భేటీ
- మురళి శనివారం భారీ అనుచరగణంతో ర్యాలీగా గాంధీభవన్‌కు వచ్చి, నేరుగా పీసీసీ క్రమశిక్షణ కమిటీతో సమావేశమైన సంగతి తెలిసిందే






## 90 డిగ్రీల వంతెన.. ఏడుగురు ఇంజినీర్ల సస్పెన్షన్

- ఆ వంతెన 90 డిగ్రీల మలుపుతో నిర్మించడమే అందుకు కారణం
- దీనికి సంబంధించి మీడియాలో అనేక కథనాలు
- ఇలాంటి డిజైన్‌లను రూపొందించడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని తీవ్ర విమర్శలు

# మార్స్‌పై నీటి జాడలు!

ఈ అనంత విశ్వంలో ఎన్నో రహస్యాలున్నాయి. భూమిని పోలిన గ్రహాలతో పాటు శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నారు. ఈ క్రమంలో ఎన్నో మిస్టరీలను ఛేదించారు. మార్స్‌పై సైతం శాస్త్రవేత్తలో పరిశోధనలు చేపడుతున్న విషయం తెలిసిందే. మార్స్‌పై జీవం ఉన్నదా? అనే కోణంలో పరిశోధనలు సాగుతుండగా.. ఈ దిశగా కీలక పురోగతి చోటు చేసుకున్నది. నాసా క్యూరియాసిటీ రోవర్ తాజాగా మార్స్‌పై ఓ రహస్య ప్రాంతంలో తవ్వకాలు చేపట్టింది. ఈ ప్రాంతంలో అక్కడ భూగర్భంలో నీరు చాలాకాలం పాటు క్రియాశీలంగా ఉన్నట్లు ఆధారాలు లభించాయి. ఇది మార్స్ వాతావరణ చరిత్రను తిరగరాసే అవకాశం ఉన్నది.

నాసాకు చెందిన క్యూరియాసిటీ రోవర్ ప్రస్తుతం మౌంట్ షార్ప్ భాగంలోని బాక్స్‌వర్క్ ప్రాంతాన్ని పరిశీలిస్తోంది. ఇది మార్స్ ఉపరితలంపై 12 మైళ్ల పొడవున విస్తరించి ఉంది. ఇప్పటి వరకు ఇది కేవలం ఉపగ్రహాల ద్వారా మాత్రమే గమనించిన ఈ ప్రాంతానికి తొలిసారిగా రోవర్ చేరుకుంది. ఇక్కడి రాళ్లలో రాళ్లలో మెగ్నీషియం సల్ఫేట్, కాల్షియం సల్ఫేట్ వంటి ఉప్పు ఖనిజాలు అధికంగా ఉన్నట్లు గుర్తించింది. ఇవి సాధారణంగా నీరు ఆవిరైపోయిన తర్వాతే ఏర్పడుతాయి. దాంతో అక్కడ గతంలో నీరు ఉందని.. ఆ తర్వాత వాతావరణంలోని మార్పులతో ఎండిపోయి ఎడారిని తలపిస్తున్నట్లుగా సూచిస్తున్నది. కేవలం మట్టి, ఖనిజాలే కాకుండా రాళ్లలో మినరల్ వీన్స్‌ని సైతం గుర్తించారు. నీరు చాలా కాలం పాటు భూగర్భంగా ప్రవహించి ఉండే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఇది నిజమైతే, మార్స్‌పై జీవనానికి అనువైన వాతావరణం భావించిన దానికంటే ఎక్కువ కాలం పాటు కొనసాగినట్లుగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రోవర్



రాళ్లను తవ్వి నమూనాలను సేకరిస్తోంది.

వాటిని విశ్లేషించగా మార్స్ జలరాశులకు సంబంధించిన చరిత్ర, గ్రహ నిర్మాణ పరిణామాలపై కీలక సమాచారం లభించే అవకాశం ఉంది. మార్స్‌తో పాటు ఇతర గ్రహాలు, పలు గ్రహాల ఉపగ్రహాల్లోనూ నీటి ఉనికిని గుర్తించారు. భూమి ఉపగ్రహమైన చంద్రుడి ఉపరితలంపై 2009లో భారత్ చేపట్టిన చంద్రయాన్-1 మిషన్ ద్వారా దక్షిణ ధ్రువ ప్రాంతంలో నీటి జాడలను గుర్తించారు. అలాగే, జూపిటర్ ఉపగ్రహమైన యూరోపాలోనూ మంచుతో కప్పిన ఉపరితలంలోని లోతుల్లో భారీ జలరాశులు ఉన్నట్లు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. బృహస్పతి ఉపగ్రహమైన గానిమీడ్ భూగర్భంలో సముద్రం ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. శని ఉపగ్రమైన ఎన్సెలడస్ ఉపరితలంలో నీరు మంచురూపంలో ఉందని అంచనా. టైటాన్‌లో మీథేన్, ఇథేన్ నిండిన ఉపగ్రహం.. ఉపరితలంలో నీటి సముద్రం ఉండవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు.

# తెలంగాణను మెచ్చుకున్న ప్రధాని మోదీ..ఎందుకంటే..

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ ప్రతీనెలా నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమంలో ఈరోజు (జూన్ 29) పలు అంశాలను ప్రస్తావించారు. భారతదేశాన్ని ట్రకోమా(కంటి వ్యాధి) నుండి విముక్తి పొందిన దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని ప్రధాని పేర్కొన్నారు. ఇది దేశంలోని ఆరోగ్య కార్యకర్తలు సాధించిన విజయమని, 'జల్ జీవన్' మిషన్ దీనికి దోహదపడిందని ప్రధాని వివరించారు. జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారని, ముఖ్యంగా తెలంగాణలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమంలో మూడువేల మంది దివ్యాంగులు పాల్గొనడం విశేషమన్నారు. యోగా ఎంత శక్తివంతమైన సాధనంగా ఉంటుందో వారు చూపించారన్నారు. ఢిల్లీ ప్రజలు నది ఒడ్డున యోగా చేశారని, ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చీనాబ్ వద్ద కూడా యోగా కార్యక్రమాలు జరిగాయన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, పారిస్ తదితర ప్రాంతాల్లో యోగా వేడుకలు



జరిగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కైలాశ్-మానసరోవర్ యాత్ర చాలా కాలం తర్వాత తిరిగి ప్రారంభమైందని, జూలై మూడు నుండి అమర్‌నాథ్ యాత్ర కూడా ప్రారంభం కానున్నదన్నారు. మరోవైపు మన దేశం ఆరోగ్య రంగంలోనూ విజయం సాధించిందని, భారత్ ట్రాకోమా రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందన్నారు. భారతదేశంలోని 64 శాతం జనాభాకు సామాజిక భద్రత అందుబాటులో ఉందంటూ అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ఒక నివేదికను విడుదల చేసిందన్నారు. దేశంలో దాదాపు 95 కోట్ల మంది సామాజిక భద్రతా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాటి అత్యవసర పరిస్థితి చీకటి రోజులను కూడా గుర్తుచేసుకున్నారు. ఆనాటి సమయంలో భావ ప్రకటనా స్వేచ్ఛను రద్దు చేశారన్నారు. అయితే చివరకు వివిధ పోరాటాలతో ప్రజలు గెలిచారని, ఫలితంగా అత్యవసర పరిస్థితిని ఎత్తివేశారన్నారు. ఆ సమయంలో ధైర్యంగా ముందుకొచ్చి పోరాడిన వారిని మనం గుర్తుంచుకోవాలన్నారు. కాగా మేఘాలయకు చెందిన ఎరి సిల్క్ ఇటీవలే జీఐ ట్యాగ్‌ను పొందిందని, ఎరి సిల్క్‌ను 'అహింసా సిల్క్' అని కూడా పిలుస్తారన్నారు. చివరిగా ప్రధాని మోదీ భారత అంతరిక్ష మిషన్ గురించి కూడా మాట్లాడారు. వ్యోమగామి శుభాన్షు శుక్లాను అభినందించారు.

# ఇజ్రాయెల్‌పై అనుమానం.. బదులిచ్చేందుకు సిద్ధం

**టెహ్రాన్:** కాల్పుల విరమణ ఒప్పందం పాటించడంలో ఇజ్రాయెల్‌నిబద్ధతపై పలు అనుమానాలు ఉన్నట్లు ఇరాన్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అబ్దుల్ రహీం మౌసావి తెలిపారు. ఒకవేళ శత్రుదేశం ఒప్పందాన్ని ఉల్లంఘించి మరోసారి దాడులు చేసినా.. బదులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. సౌదీ అరేబియా రక్షణశాఖ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్‌తో ఆదివారం జరిగిన భేటీ సందర్భంగా మౌసావి ఈ వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణ షరతులకు ఇజ్రాయెల్ కట్టుబడి ఉంటుందా? లేదా? అన్నదానిపై మాకు చాలా సందేహాలున్నాయి. అందుకే మేం అప్రమత్తంగా ఉన్నాం. ఒకవేళ శత్రుదేశం మరోసారి దాడులు చేస్తే.. ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించం. కచ్చితంగా బదులిస్తాం" అని మౌసావి అన్నారు. ఇరాన్ ఇప్పటి వరకు యుద్ధం ప్రారంభించలేదని, కేవలం ఇజ్రాయెల్ దాడులకు పూర్తి



స్థాయిలో ప్రతిస్పందించిందని తెలిపారు. ఈ మేరకు ఇరాన్ అధికారిక మీడియా సంస్థ తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన 6 రోజుల తర్వాత ఇరాన్ టాప్ మిలిటరీ కమాండర్ ఈ విధంగా స్పందించడం గమనార్హం. ఇరాన్‌లోని అణుస్థావరాలే లక్ష్యంగా జూన్ 13 నుంచి ఇజ్రాయెల్ గగనతల దాడులకు దిగిన సంగతి తెలిసిందే. అక్కడికి 12 రోజుల తర్వాత అమెరికా మధ్యవర్తిత్వంతో ఆ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ, రెండు దేశాలూ గుంభనంగా వ్యవహరిస్తున్నాయి. శత్రుదేశం కదలికలపై దృష్టి పెట్టాయి. ప్రతిదాడులు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి.

# బీహార్‌లో ప్లాన్ మార్చిన ఎంఐఎం ఒవైసీ..
# బీజేపీ ఓటమే టార్గెట్‌గా..

**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోసారి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చేందుకు ప్లాన్ చేస్తుండగా.. ప్రతిపక్ష కూటమి ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ఎంఐఎం అధినేత ఒవైసీ, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే కూటమి ఓడించడమే తమ ముందున్న లక్ష్యమని ఒవైసీ చెప్పుకొచ్చారు. ఎంపీ, ఎంఐఎం అధినేత ఒవైసీ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రాకుండా నిరోధించేందుకు ప్రతిపక్ష మహాఘటబంధన్‌తో ఎంఐఎం కలిసి పనిచేయాలని నిర్ణయించింది. మహాఘటబంధన్ నాయకులతో సంప్రదింపులు జరిగాయి. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. మా పార్టీ బీహార్ చీఫ్ అఖ్తరుల్ ఇమాన్, కాంగ్రెస్, ఆర్జేడీ, ఇతరులతో కూడిన మహాఘటబంధన్ నాయకులను సంప్రదించారు. బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని మేం కోరుకోవడం లేదు. ఇప్పుడు బీహార్‌లో ఎన్డీఏ



తిరిగి అధికారంలోకి రావాలా? వద్దా? అనేది ఈ రాజకీయ పార్టీలపైనే ఆధారపడి ఉంది. బీహార్‌లోని సీమాంచల్ ప్రాంతంలో ఎంఐఎం బలమైన ఉనికిని కలిగి ఉంది. గత ఎన్నికల్లో ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారు. తర్వాత వారిలో నలుగురు ఆర్జేడీలో చేరడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. మా పార్టీ సీమాంచల్ నుంచే కాకుండా బయట కూడా అభ్యర్థులను నిలబెడుతుంది. ఒకవేళ వారు (మహాఘట్ బంధన్) తమతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా లేకుంటే.. ప్రతీ స్థానంలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ఓటర్ల జాబితాపై ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. ఓటర్ల జాబితాలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్"ను వ్యతిరేకిస్తూ ఒవైసీ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఒవైసీ..'ఇది చట్టబద్ధంగా ప్రశ్నార్థకమైన చర్య. ఇది రాబోయే ఎన్నికలలో నిజమైన ఓటర్లకు స్వరం లేకుండా చేస్తుంది. ఓటరు జాబితాలో నమోదు కావడానికి, ప్రతి పౌరుడు ఇప్పుడు వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో నిరూపించే పత్రాలను మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో కూడా చూపించాల్సి ఉంటుంది. దీంతో, ఓటర్లకు తీవ్రమైన నష్టం జరిగే అవకాశం ఉంది. ఇది వారి రాజ్యాంగ హక్కులను కాలరాస్తుంది' అని తెలిపారు.

## రెండు మూడు నెలల్లో శివకుమార్ సీఎం



**బెంగళూరు:** కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో త్వరలో మార్పులు జరుగనున్నట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే తెలిపారు. రెండు మూడు నెలల్లో డీకే శివకుమార్ సీఎం అవుతారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్‌ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం రామనగరంలో మీడియతో మాట్లాడారు. ఈ ఏడాది చివర్లో కర్ణాటక ప్రభుత్వంలో నాయకత్వం మార్పు గురించి వస్తున్న ఊహాగానాలపై ఆయన స్పందించారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ రెండు, మూడు నెలల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు ఇక్కడి పరిస్థితి గురించి తెలుసని, ఆయనకు అవకాశం ఇవ్వడానికి సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. కాగా, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కూడా అయిన డీకే శివకుమార్ శ్రమ, కార్యాచరణ, వ్యూహాలు కారణమన్నది అందరికీ తెలుసని ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ గుర్తు చేశారు. శివకుమార్ సీఎం అవుతారా అని అడిగిన ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానమిచ్చారు. 'అవును, నేను చెబుతున్నా. విప్లవాత్మక రాజకీయ పరిణామాల కోసం కొంతమంది నాయకులు సూచిస్తున్న తేదీ సెప్టెంబర్ తర్వాత జరుగుతుంది. వారు మాట్లాడుతున్నది ఇదే. రెండు మూడు నెలల్లో నిర్ణయం తీసుకుంటారు. డొంక తిరుగుడు కాకుండా నేను నేరుగా చెబుతున్నా' అని అన్నారు.

## హలో.. లంచం త్వరగా ఇచ్చేయాలి



**దొడ్డబళ్లాపురం(కర్ణాటక):** స్టాఫ్ నర్స్ కాంట్రాక్ట్ రెన్యూవల్ చేయడానికి లంచం డిమాండ్ చేసిన డాక్టర్ ఆడియో ఒకటి వైరల్‌గా మారిన ఘటన చిత్రదుర్గ జిల్లా హిరియూరు తాలూకా జవగొండనహళ్లిలో వెలుగు చూసింది. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండేళ్లుగా పని చేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ రెన్యూవల్ కోసం అక్కడి వైద్యుడు డాక్టర్ క్రిష్ణను కోరగా రూ.5వేలు లంచం అడిగాడు. డబ్బు ఇవ్వకపోతే రేటు రూ.10వేలు అవుతుందని, ఇంకా లేట్ చేస్తే రూ.15వేలు అవుతుందని, ఎవరికి చెపుకున్నా తాను సంతకం పెట్టబోనని నర్స్‌ను హెచ్చరించాడు. ఈమేరకు ఆడియో లీక్ అయ్యి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది.

## 'ఉచిత ల్యాప్‌టాప్' పేరిట కొత్త మోసం.. జాగ్రత్త



**ఇంటర్నెట్ డెస్క్:** అమాయకులే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. ప్రజలకు ఆశల్ని కల్పించేలా సైబర్ మాయా వలను విసిరి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసేందుకు కొత్త పన్నాగాలు రచిస్తున్నారు. తాజాగా దేశంలో విద్యార్థులందరికీ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ల్యాప్‌టాప్‌లను అందిస్తున్నట్లు పేర్కొంటూ వాట్సప్‌లో వారు మెసేజ్‌లు పంపడంపై కేంద్రం అప్రమత్తమైంది. ప్రభుత్వం ఎలాంటి ఉచిత ల్యాప్‌టాప్‌లూ ఇవ్వడంలేదని స్పష్టం చేస్తూ పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. "కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లను అందించడం ద్వారా విద్యలో డిజిటలైజేషన్‌ను ప్రోత్సహిస్తోంది. అందువల్ల మీరు కేంద్ర ప్రభుత్వ ఉచిత ల్యాప్‌టాప్ పథకం కింద ఉచిత ల్యాప్‌టాప్ పొందాలనుకుంటే.. అధికారిక సైట్‌ను సందర్శించి మీ అర్హతను చెక్ చేసుకోచ్చు" అని పేర్కొంటూ సైబర్ కేటుగాళ్లు పంపిన మెసేజ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం కోరింది. ఈ సందేశం నకిలీది, పూర్తిగా మోసపూరితమైనదని ప్రకటించింది. ఇలాంటి అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయొద్దని కోరింది. ఎప్పుడైనా అధికారిక వర్గాల ద్వారా సమాచారాన్ని వెరిఫై చేసుకోవాలని కేంద్రం సూచించింది.

## 90 డిగ్రీల వంతెన.. ఏడుగురు ఇంజినీర్ల సస్పెన్షన్



**ఇంటర్నెట్ డెస్క్:** మధ్యప్రదేశ్‌లో ఇటీవల నిర్మించిన ఓ రైల్వే వంతెన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఆ వంతెన 90 డిగ్రీల మలుపుతో నిర్మించడమే అందుకు కారణం. దీనికి సంబంధించి మీడియాలో అనేక కథనాలు రావడంతోపాటు సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరిగింది. ఇలాంటి డిజైన్‌లను రూపొందించడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం తాజాగా ఏడుగురు ఇంజినీర్లపై సస్పెన్షన్ వేటు విధించింది. మరో విశ్రాంత చీఫ్ ఇంజినీర్‌పై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది. "ఐష్‌బాగ్‌లో ఆర్‌వోబీ నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యంపై దర్యాప్తునకు ఆదేశించా. నివేదిక ఆధారంగా ఎనిమిది మంది పీడబ్ల్యూడీ ఇంజినీర్లపై చర్యలు తీసుకున్నా. ఇందులో ఏడుగురు ఇంజినీర్లపై తక్షణమే సస్పెన్షన్ విధించా. నిర్మాణ ఏజెన్సీ, డిజైన్ రూపొందించిన కన్సల్టెంట్‌లను బ్లాక్‌లిస్టులో చేర్చాం. ఆర్వోబీ పునరుద్ధరణ కోసం ఓ కమిటీని ఏర్పాటు చేశాం" అని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడించారు. రాజధాని భోపాల్‌లో ఐష్‌బాగ్ వద్ద రూ.18 కోట్లతో ఇటీవల కొత్తగా ఓ రైల్వే వంతెన నిర్మించారు. అయితే, అది 90 డిగ్రీల మలుపు కలిగి ఉండటం తీవ్ర విమర్శలకు దారితీసింది. నిర్మాణ సంస్థ మాత్రం ఆ డిజైన్‌ను సమర్థించుకుంది. సమీపంలో మెట్రో రైల్ స్టేషన్, భూమి కొరత దృష్ట్యా ఇలా నిర్మించడం తప్పితే మరో మార్గం లేదని వివరణ ఇచ్చింది. కొంచెం అదనపు భూమి అందుబాటులో ఉంటే ఆ మార్గం సవ్యంగానే ఉండేదని చెప్పింది. అయినప్పటికీ తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

# తెలంగాణలోనూ బీజేపీదే అధికారం!

-మొదటిపేజీ తరువాయి

ఛైర్మన్‌గా తెలంగాణ వ్యక్తినే నియమించాం. నిజామాబాద్ పసుపు పంటకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ ఉంది. పసుపు ఒక దివ్య ఔషధం. యాంటీ వైరల్, యాటీ బ్యాక్టీరియా, యాంటీ క్యాన్సర్‌గా పనిచేస్తుంది. 2030 నాటికి ఒక బిలియన్ డాలర్ విలువైన పసుపును మనం ఎగుమతి చేయాలి. ఈ బోర్డు ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులపై శిక్షణ కల్పిస్తాం. ఇక్కడి పసుపు పంటకి జియో ట్యాగింగ్ చేస్తున్నాం. భారత్ కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా రైతులకు మేలు చేయాలని కృషి చేస్తున్నాం"అని కేంద్రమంత్రి అమిత్‌షా తెలిపారు. నిజామాబాద్ రైతులు పసుపుబోర్డు కోసం 40 ఏళ్ల పాటు పోరాటం చేశారని కేంద్రమంత్రి అమిత్ షా గుర్తు చేశారు. నిజామబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ప్రసంగించారు. నిజామాబాద్ రైతులు పండించిన పసుపు భవిష్యత్‌లో ప్రపంచమంతా ఎగుమతి అవుతుందన్నారు. పసుపుబోర్డు కార్యాలయం ఏర్పాటుతో స్థానిక రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయని ఆయన చెప్పారు. భారత్ ఆర్గానిక్ లిమిటెడ్, భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్ కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటవుతున్నాయని వివరించారు. భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్‌తో నిజామాబాద్ పసుపు అమెరికా, యూరప్‌కు ఎగుమతి అవుతుందని అమిత్ షా వెల్లడించారు.



### తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం

తెలంగాణలో బీజేపీ తప్పక అధికారంలోకి వస్తుందని అమిత్ షా దీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే బీజేపీ విజయం ఖాయమైందని తెలుస్తోందని వివరించారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎంపీ అర్వింద్ నిజామాబాద్‌కు పసుపుబోర్డు సాధించారని చెప్పారు. పసుపుబోర్డు ప్రధాన కార్యాలయాన్ని కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తున్నామని అమిత్? షా వెల్లడించారు. మోదీ ఏదైనా చెప్పారంటే అది తప్పకుండా చేసి చూపిస్తారని ఆయన అన్నారు.

### దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం

మావోయిస్టులు (నక్సలైట్లు) తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. 'పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్థాన్ మనల్ని భయపెట్టాలని చూసిందని ఆ తర్వాత భారత్ శక్తి ఏమిటో ఆదేశానికి, ప్రపంచానికి తెలిసింది అని అమిత్?షా పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని మాత్రమే కాకుండా దేశంలోని నక్సలిజం కూడా లేకుండా చేయాలన్నదే మోదీ లక్ష్యమని స్పష్టం చేశారు.

నక్సలిజాన్ని తుదముట్టించాలా లేదా? మీరే చెప్పండని అక్కడ ఉన్న సభికుల్ని ఉద్దేశించి అమిత్?షా అన్నారు. 2026 మార్చి 30 లోపు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కోరారు. నక్సలైట్లు త్వరగా జనజీవన స్రవంతిలోకి రావాలని అమిత్?షా పిలుపునిచ్చారు. ఇప్పటికే 10వేల మంది నక్సలైట్లు లొంగిపోయారని, వారంతా జన జీవన స్రవంతిలోకి వచ్చేసినట్లు గుర్తుచేశారు.

### బీఆర్‌ఎస్‌పై మండిపడిన అమిత్ షా

బీఆర్‌ఎస్ సర్కార్ అవినీతికి పాల్పడిందా లేదా అని ప్రజలను అమిత్ షా ప్రశ్నించారు. ధరణి పోర్టల్, కాళేశ్వరం ఇలా అనేక అంశాల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంగా మార్చేసిందని ధ్వజమెత్తారు. తెలంగాణలో బీఆర్‌ఎస్? పోయింది కానీ, అవినీతి పోలేదు అని అమిత్ షా అన్నారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ధర్మపురి అర్వింద్, లక్ష్మణ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు కార్యాక్రమానికి హాజరయ్యారు.

### రైతును రారాజు చేయాలనేది నరేంద్రమోదీ నినాదం: కేంద్రమంత్రి బండి సంజయ్

నరేంద్రమోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. నిజామాబాద్‌లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో మరో కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రసంగించారు. "పసుపు బోర్డు కోసం ఇందూరు రైతులు గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను ఢిల్లీలో పసుపు అర్వింద్ అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమిత్ షా ఆదేశాలతో నిజామాబాద్‌లో పసుపుబోర్డు ఏర్పాటు చేశారు. దీంతో పాటు జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్‌గా నిజామాబాద్ వ్యక్తినే నియమించారు. రైతును రాజు చేయాలనేది గత నినాదం. రైతును రారాజు చేయాలనేది నరేంద్రమోదీ నినాదం. రైతులంతా మోదీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి.. అండగా ఉండాలి. తెలంగాణలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారు. భాజపాకు ఒక్కసారి అవకాశమివ్వండి" అని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు బాధ్యత మాది కాదు

-మొదటిపేజీ తరువాయి

చేయాలని భాజపాను అడుగుతోంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధత్య మాది కాదు. కేవలం భాజపా ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత మాత్రమే మాది. కాంగ్రెస్ హామీలను రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేయాలి. మోదీ తెలంగాణకు ఏం ఇచ్చారు?కిషన్‌రెడ్డి ఏం తెచ్చారనే విచిత్ర వాదన వినిపిస్తోంది. అధికారంలో కాంగ్రెస్ నేతలు ఉండి హమీలు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై వేయడం ఏంటి? ఇచ్చిన హామీలను కాంగ్రెస్ కచ్చితంగా అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నా"అని కిషన్‌రెడ్డి అన్నారు.

## ఫలించిన 60 ఏళ్ల పోరాటం



**హైదరాబాద్:** మధురానగర్ మెట్రో రైల్వే స్టేషన్ సమీపంలోని ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణలను ఆదివారం హైడ్రా సిబ్బంది తొలగించారు. 1961 నుంచి ఉన్న ఆక్రమణలను తొలగించడంతో 1533 గజాల విస్తీర్ణంలోని పార్క్ అందుబాటులోకి వచ్చింది. సాయి సారధినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి విచారణకు ఆదేశించారు. 1961లో 5 ఎకరాల విస్తీర్ణంలో సాయి సారధినగర్ పేరిట 35 ప్లాట్లతో లేఅవుట్ ఏర్పాటు చేశారు. 1,533 గజాల స్థలాన్ని పార్క్‌గా చూపించారు. లేఅవుట్ వేసిన నారాయణ ప్రసాద్ వారసులు పార్కు స్థలంలో షెడ్డు వేసి ఆక్రమించారు. అధికారులను మేనేజ్ చేసి ఇంటి నంబర్ కూడా తెచ్చుకున్నారు. ఈ లేఅవుట్‌లో 6 రోడ్లను అభివృద్ధి చేసి.. పార్క్‌ను మాత్రం ఖాళీ చేయించలేదని జీహెచ్ఎంసీకి పలుమార్లు కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోకపోవటంతో సాయిసారధి నగర్ వాసులు హైడ్రాను ఆశ్రయించారు. క్షేత్ర స్థాయిలో వివిధ శాఖలతో కలిసి హైడ్రా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి.. ఇవాళ ఆక్రమణలు తొలగించారు. 60 ఏళ్ల పోరాటం ఫలించిందని స్థానికులు హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ బీజేపీలో ఉత్కంఠ..

-మొదటిపేజీ తరువాయి

ఈరోజు సాయంత్రం వరకు కొత్త అధ్యక్షుడి అభ్యర్థికి అధిష్టానం సంకేతాలు ఇవ్వనున్నట్టు సమాచారం. ఇప్పటికే అధ్యక్షుడి ఎంపికకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలుస్తోంది. జిల్లా అధ్యక్షులు, స్టేట్ కౌన్సిల్ మెంబర్లతో ఓటరు జాబితా రెడీ అయ్యింది. ఇక ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. నామినేషన్ వేయాలా వద్దా అనేదానిపై తర్వాత నిర్ణయించుకుంటానని రాజాసింగ్ తెలిపారు.

అయితే, అధ్యక్ష పదవి కోసం పార్టీలోని ముఖ్య నేతలంతా ఎవరి స్థాయిలో వాళ్లు ప్రయత్నాలు చేశారు. కానీ సుదీర్ఘ కసరత్తు, అనేక సమీకరణాలు, వడపోతల తర్వాత.. చివరగా రేసులో ఇద్దరే ఇద్దరు నేతలు మిగిలారు. వాళ్లే ధర్మపురి అరవింద్, ఈటల రాజేందర్. అధ్యక్ష పదవిపై బయటికి చెప్పకపోయినప్పటికీ.. పార్టీలో ఇప్పటికే నిర్ణయం జరిగిపోయిందనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే సామర్థ్యం ఉన్న నేతకే పార్టీ పగ్గాలు అప్పగిస్తామని ఎంపీ లక్ష్మణ్ ప్రకటించారు.

### ఈటల – అరవింద్..

బీజేపీ పార్టీకి విధేయుడిగా ధర్మపురి అరవింద్‌కు గుర్తింపు ఉంది. ఇక బీజేపీ అగ్రనేతలు మోదీ, అమిత్‌షాకు సన్నిహితుడిగాను ఆయన ముద్ర వేసుకున్నారు. తెలంగాణలో బలమైన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నేత. సూటిగా విమర్శలు చేయడంలో దిట్టగా పేరు తెచ్చుకున్నారు. మిగతా నేతల నుంచి పెద్దగా వ్యతిరేకత లేకపోవడం, బలమైన రాజకీయ నేపథ్యం ఆయనకు కలిసివచ్చే అంశాలుగా భావిస్తున్నారు. ఇక ఈటల రాజేందర్‌ను తీసుకుంటే.. తెలంగాణలో బలమైన బీసీ నేతగా ఆయనకు గుర్తింపు ఉంది. ఉద్యమ నాయకుడిగా ప్రజాదరణ ఉంది. రాష్ట్ర రాజకీయాలపై పూర్తి పట్టు ఉండడంతో పాటు ప్రత్యర్థి పార్టీల బలాబలాలపై అవగాహన ఉంది. పార్టీలో చేరినప్పుడు అధిష్టానం ఇచ్చిన హామీ కూడా ఆయనకు అనుకూలమైన అంశమే అంటున్నాయి పార్టీ వర్గాలు. కొత్త నాయకుడు ఎవరు అనే చర్చ మొదలైంది.

## కాంగ్రెస్ నేత రావి శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు

**ఆసిఫాబాద్ :** కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు పడింది. శ్రీనివాస్‌ను ఆరేళ్లపాటు సస్పెండ్ చేస్తున్నట్టు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ప్రకటించింది. రావి శ్రీనివాస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కపై విమర్శలు చేశారని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేశారని ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షుడు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన టీపీసీసీ క్రమశిక్షణ చర్య కమిటీ(డీఏసీ) ఛైర్మన్ చిన్నారెడ్డి షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ నెల 28వ తేదీలోపు వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో పార్టీ నియమావళిని అనుసరించి చర్యలుంటాయని షోకాజ్ నోటీసులో పేర్కొన్నారు. రావి శ్రీనివాస్ నుంచి సరైన వివరణ రాకపోవడంతో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు.

# కాంగ్రెస్‌లో 'కొండా' కల్లోలం..

**వరంగల్ జిల్లా:** వరంగల్ రాజకీయాలు.. అధికార కాంగ్రెస్ పార్టీని షేక్ చేస్తున్నాయి. కొండా మురళీ లేఖ నేపథ్యంలో వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అత్యవసర భేటీ అయ్యారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీలు, వరంగల్ డీసీసీ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి స్వర్ణ, కుడా ఛైర్మన్‌తో సహా పలువురు భేటీ అయ్యారు. కాగా, వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి పార్టీ క్రమశిక్షణ కమిటీకి ఇచ్చినట్టు ప్రచారం జరుగుతున్న లేఖ ఆ పార్టీలో కలకలం రేపుతోంది. మురళి శనివారం భారీ అనుచరగణంతో ర్యాలీగా గాంధీభవన్‌కు వచ్చి, నేరుగా పీసీసీ క్రమశిక్షణ కమిటీతో సమావేశమైన సంగతి తెలిసిందే. కమిటీ ఛైర్మన్ మల్లురవి, సభ్యులు శ్యాంమోహన్, జి.వి.రామకృష్ణ, కమలాకర్‌రావులతో గంటన్నరకు పైగా ఈ సమావేశం జరిగింది.



ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆయన ఆరు పేజీల లేఖను క్రమశిక్షణ కమిటీకి అందించి, తమపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చినట్లు తెలిసింది. ఆ లేఖలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. సీఎం సన్నిహితుడు వేం నరేందర్‌రెడ్డి గురించి పేర్కొన్న అంశాలు ఇప్పుడు సంచలనంగా మారాయి.

### పొంగులేటి మాపై కక్షగట్టారు!

కొండా మురళి క్రమశిక్షణ కమిటీ భేటీకి వెళ్లడానికి ముందే ప్రచారంలోనికి వచ్చిన ఆ లేఖలో తొలుత మంత్రి పొంగులేటి గురించి ప్రస్తావించినట్లు సమాచారం. 2007లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన సమయంలో దళితులు, గిరిజనులకు ఎక్కువ సీట్లు వచ్చేలా తాను పనిచేశానని, అందుకే జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలు రిజర్వ్డ్ కేటగిరీకి వెళ్లాయని తెలిపారు. ఈ పరిణామంతో సీటు కోల్పోయిన కాంగ్రెస్ సీనియర్ నేత రామసహాయం సురేందర్‌రెడ్డి.. అందుకు తానే కారణమని చెబుతూ రాజకీయాలకు దూరమయ్యారని చెప్పారు. ఇప్పుడు ఆయన అల్లుడు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా వచ్చి, ఆ కోపంతో తన సతీమణి, మంత్రి కొండా సురేఖపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించినట్లు తెలిసింది. మహబూబాబాద్ జిల్లాకు చెందిన వేం నరేందర్‌రెడ్డి గతంలో కొండా సురేఖపై పోటీ చేస్తే 2 వేల ఓట్లు మాత్రమే వచ్చాయని, డీలిమిటేషన్‌లో ఆయన సీటు ఎగిరిపోయేందుకు కూడా తానే కారణమని నరేందర్‌రెడ్డి కోపం పెంచుకున్నారని లేఖలో పేర్కొనట్లు సమాచారం. జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేల గురించి కూడా కొండా మురళి తన లేఖలో వివరించినట్లు తెలిసింది. వర్ధన్నపేటలో తమ ప్రభావం బలంగా ఉంటుందని, స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజుతో సత్సంబంధాలున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నుంచి గత ఎన్నికల్లో తననే పోటీ చేయాలని ప్రజలు కోరినా టీడీపీ నుంచి వచ్చిన గండ్ర సత్యనారాయణకు మద్దతిచ్చామని, ఇప్పుడు ఆయన తమకు వ్యతిరేకంగా ఇతర నేతలతో కలిశారని ఆగ్రహం వ్యక్తంచేసినట్లు సమాచారం.

# దేశంలో ఫోన్ ట్యాపింగ్ మొదలుపెట్టిందే కాంగ్రెస్ పార్టీ

**హైదరాబాద్ :** దేశంలో ఫోన్ ట్యాపింగ్ మొదలుపెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ సీనియర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ కాంగ్రెస్ మంత్రులు, నాయకులు సిగ్గు లేకుండా ఫోన్ ట్యాపింగ్ అంశం గురించి అడ్డగోలుగా మాట్లాడడం వింతగా ఉందన్నారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. బీజేపీ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి వంత పాడే ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఎవరు పిలవకపోయినా.. నా ఫోన్ ట్యాప్ అయ్యిందని కామెడీ చేస్తున్నాడు. ఈ ఫోన్ ట్యాపింగ్ విచారణ చేస్తారు పోలీస్ అధికారులా? గాంధీ భవన్‌లో ఉండే కాంగ్రెస్ మంత్రులు, యూత్ కాంగ్రెస్ నాయకులా? ఏది వాస్తవమో.. ఏది అవాస్తవమో.. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ప్రెస్‌మీట్ పెట్టి ప్రజలకు తెలియజేయండి అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతూ.. హెూం మంత్రిగా బాధ్యతగల పదవిలో ఉంటూ సీఎం రేవంత్ ఇస్తున్న ఆదేశాలతో వారి అనుంగు మీడియాతో తప్పుడు రాతలపై, పిచ్చి కూతలు, దొంగ లీకులతో వ్యక్తిగతంగా దాడులు చేస్తున్నారు. మహా టీవీతో పాటు మరికొన్ని వార్తా సంస్థలు, యూట్యూబ్ ఛానెల్లు అడ్డగోలుగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. వారందరిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. రేవంత్ ఆదేశాలతో మా బీఆర్ఎస్వీ నాయకుడు గెల్లు శ్రీనివాస్‌పై అక్రమ కేసులు బనాయించిన పోలీసులు.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై, మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అడ్డగోలుగా, అశ్లీలంగా, జుగుప్సాకరమైన వార్తలు రాసిన మహా టీవీపై తెలంగాణ పోలీసులు సుమోటోగా కేసు పెట్టాలి. నిన్న మా బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మహా టీవీపై ఫిర్యాదు చేయడానికి వెళ్ళితే.. తొలుత ఫిర్యాదు తీసుకోకపోతే, బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తే అయిష్టంగా పోలీసులు ఫిర్యాదు తీసుకుంటున్నారు అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు, ప్రజాసమస్యలను కాపాడాల్సిన పోలీసులు. నేడు 80-90 కేసుల నేర చరిత్రతో పాటు ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా కెమెరాల ముందు దొరికిన ఒక దొంగ మాటలు విని హేయమైన పాత్ర పోషిస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా సొంత ప్రభుత్వ మంత్రులైన పొంగులేటి, కొండా సురేఖలతో పాటు ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాపింగ్ చేస్తుండడం నిజం కాదా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.



# పరస్పర సహకారంతోనే ప్రగతి సాధ్యం..





**సత్యసాయి పొదుపు సంఘం రజతోత్సవ వేడకలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**
**చిన్నకాలనీ అయినా పరస్పర పొదుపులో ధీటు మార్కండేయనగర్ వాసులు..**
**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**
**ఫంక్షన్ హాల్ నిర్మిస్తే సహకారం,ఆర్థిక చేయుతనందిస్తానని హామీ ఇచ్చిన కార్పొరేటర్**

**రాజేంద్రనగర్,జూన్ 28(సూర్యరేఖ)** మార్కండేయ నగర్ లోని సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ పాలక మండలి సంకల్పించిన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి తనవంతు పూర్తి సహకారం అదిస్తానని రాజేంద్ర నగర్ శాసన సభ్యుడు టి.ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు.పాలక మండలి సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమై నిర్మాణ స్థలం,స్టక్చర్ ప్లాన్ ను త్వరలోనే సమీక్షిస్తానని ఆయన వెల్లడించారు. ఆదివారం శివరాంపల్లి ప్రజాభవన్ లో జరిగిన సంఘం రజతోత్సవ మహా సభలో సత్యసాయి పొదుపు సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి సూర్య నారాయణ అధ్యక్షతన జరిగిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా 25 ఏళ్ల క్రితం స్థాపించిన సత్యసాయి పొదుపు సంఘం నెలకు రూ.30 పొదుపుతో ప్రారంభమై 664 మంది సభ్యులకు సేవలందిస్తు ఐదు కోట్ల టర్నోవర్తో అభివృద్ధి పథంలో కొనసాగడం సంతోషకరంగా ఉందన్నారు. ఈసందర్భంగా సంఘ వ్యవస్థాపక కార్యదర్శి సలహాదారుడు గద్దె యాదగిరి, సలహాదారులు ఏర్వ సత్యనారాయణ గద్దె క్రిష్ణ, పగిడిమర్రి వాసు సంఘం ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు ప్రధానకార్యదర్శి కోట శ్యామ్ కుమార్ సహాయ కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్ కోశాధికారి కోటపవన్ కుమార్,పాలక మండలి సభ్యులు కంది అశోక్, కైరంకొండ శంకర్,విడెం రమేష్,శిరందాను నరేందర్. గంజి నరేష్,గంటి ధనంజయ్,బాత్కు విజయ్ కుమార్,బూసం భాను చందర్,లను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా సన్మానించారు.


**-చిన్నకాలనీ అయినా పరస్పరం పొదుపులో ధీటు మార్కండేయనగర్ వాసులు...**
**-కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

మార్కండేయనగర్ కాలనీ చిన్నదే అయినప్పటికి సత్యసాయి పొదుపు సంఘం అభివృద్ధిలో ధీటుగా కొనసాగుతుందడం పాలక మండలి సభ్యుల కృషి, సంఘ సభ్యులు అందిస్తున్న సహకారానికి నిదర్శనమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రజా భవన్ లో జరిగిన సత్యసాయి పొదుపు సంఘం 25వ వార్షిక మహా సభలో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి తన సహకారంతో పాటు ఆర్థిక చేయుతనందిస్తానని ప్రకటించారు.అనంతరం సంఘం చార్టెట్ అకౌంటెంట్ వేదవ్యాస్,ఆడిటర్ జయసింహారెడ్డి ఇంటర్నల్ ఆడిటర్ వెంకటేష్, మేనేజర్ బొల్ల లక్ష్మీ నారాయణ,అకౌంటెంట్లు శ్రీరామ్ రాజు మార్కండేయ,జూనియర్ అకౌంటెంట్ వినోధ్ పాటు దివంగత సంఘ వ్యవస్థాపక,పాలక మండలి సభ్యుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులకు శాలువాలు కప్పిమెమెంటోలు అందజేశారు.

# ప్లానింగ్ నిల్...అక్రమాలు ఫుల్

**కాసుల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు..**
**కనిపించని సెట్బ్యాక్ ఏరియా..**
**రోడ్డుపైకి మెట్లు..**
**ఇబ్బందులు పడుతున్న ప్రజలు..**
**ఇష్టారాజ్యంగా నిర్మాణాలు..**







అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్డాగా మేడ్చల్ పురపాలక సంఘం మారింది.ఎక్కడ చూసినా ప్లానింగ్ లేకుండా అక్రమ కట్టడాలు అనుమతులు లేని నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి.సెట్బ్యాక్ ఏరియా లేకుండానే అయిదు అంతస్తులను అవలీలగా కట్టేస్తున్నా. టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్లానింగ్ లేని భవంతులపై చర్యలు తీసుకోవడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారు.టౌన్ ప్లానింగ్లో అవినీతి తిమింగళాలు తిష్టవేయడం వల్లే అక్రమార్కుల ఆటలు ఆరు అంతస్తులు అరవై ప్లాట్లుగా వర్ధిల్లుతోంది.ఎంతసేపు తమకు ఏమి మిగులుతుంది...అనే ధ్యాసే తప్ప అక్రమ నిర్మాణాలతో భవిష్యత్తులో తలెత్తే ఇబ్బందులపై ఎంత మాత్రం ఆలోచన చేయడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీని వల్ల మేడ్చల్ పురపాలక సంఘం ఆదాయానికి భారీగా గండిపడుతుందని పలువురు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 29(సూర్యరేఖ)** అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపిస్తామని ఆర్భాటంగా ప్రకటనలు చేస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బందే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పరిస్థితులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలను అమలు జరపడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. ఒక పక్క నూతన కమీషనర్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి అక్రమ నిర్మాణాలపై కఠినంగా



వ్యవహరిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.మేడ్చల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు చెప్పే దానికి చేసే దానికి పొంతన లేకపోవడంతో ప్రజల్లో ఉన్న నమ్మకం సన్నగిల్లుతోంది. మేడ్చల్ పురపాల సంఘం పరిధిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, టౌన్ ప్లానింగ్ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల కాసుల కక్కుర్తి కారణంగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా మీడియాల్లో కథనాలు వస్తున్నా, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ నిర్మాణాల విషయంలో అధికారులు ఉదాసీనంగా ఉండడానికి,ఆమ్యామ్యాలే కారణమన్న ఆరోపణలు లేకపోలేదు.అక్రమ నిర్మాణదారుల నుంచి టౌన్ ప్లానింగ్ అధికారులు అందినకాడికి దండుకుని చూసీచూడనట్లు వదిలేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలని స్థానికులు వాపోతున్నారు. అక్రమ నిర్మాణాలపై మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకుని కఠి నచర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**-అక్రమ నిర్మాణాల జోలికి ఎందుకు వెళ్లడం లేదు..**

చిరు వ్యాపారులు రోడ్డుపై ఏర్పాటు చేసుకున్న షెడ్లను తొలగించిన టౌన్ ప్లానింగ్ అధికారులు అదే పురపాలక సంఘం పరిధిలో ఎన్నో అక్రమ బిల్డింగుల నిర్మాణాలు,రోడ్డుపక్కలకు కమర్షియల్ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆ అక్రమ నిర్మాణాల జోలికి ఎందుకు వెళ్లడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో అనుమతులు ఒకరకంగా. నిర్మాణాలు మరోరకంగా ఉన్న భవనాలు పుట్టగొడుగుల్లా నిర్మిస్తున్న వాటి వైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**-చిరు వ్యాపారులపైనేనా మీ దౌర్జన్యం..**

రోడ్డు పక్కన పొట్టకూటి కోసం ఏర్పాటు




చేసుకున్న చిన్నపాటి నిర్మాణాలను జేసీపీ సహాయంతో తొలగించిన టౌన్ ప్లానింగ్ అధికారులు..అక్రమ కట్టడాలకు కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలకడంతో చిరు వ్యాపారులకు ఓ న్యాయం..బడా బాబులకు ఒక న్యాయమా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.చిరు వ్యాపారులు రోడ్డుపైన అక్రమంగా డబ్బాలు పెట్టుకొని వ్యాపారం చేస్తే తొలగించాల్సిందే. దాన్ని ఎవరు సమర్థించడం లేదు...అదేవిధంగా అనుమతులు ఒకరకంగా పొంది మరోరకంగా చేపడుతున్న కట్టడాల విషయంలోనూ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇదేవిధంగా స్పందించాలని బాధితులు కోరుతున్నారు.

## నిత్యానంద సార్ మీరు నిత్యం బాగుండాలి..

**అతి తక్కువ సమయంలో ప్రజల ఆదరణ పొందిన అధికారి..**
**కమిషనర్ హెూదా మరిచి ప్రజలకు సేవ చేస్తున్న సిర్ర నిత్యానంద**
**అతి తక్కువ సమయంలో ప్రజల ఆశీస్సులు పొందుతున్న ఎల్లంపేట కమీషనర్**







**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 29(సూర్యరేఖ)**నిత్యానంద సార్ మీరు నిత్యం బాగుండాలి,మీరు ప్రజలకు అధికారిగా చేయాల్సిన సేవ కంటే సామాన్యునిగా పదిమంది ప్రతిరోజు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి పరిష్కరిస్తున్న కమిషనర్ సార్ పది కాలాలపాటు బాగుండాలని ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు కోరుకుంటున్నారు.గత నెల 30వ తేదీన ఎల్లంపేట పురపాలక సంఘం కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటికీ నెల రోజులు పూర్తయింది.ఎల్లంపేట పురపాలక సంఘం ఏర్పాటు కాకముందు గతంలో గ్రామపంచాయతీలుగా ఉన్న గ్రామాలలోని ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను సార్ ఈ సమస్య ఉంది అంటూ ఫోన్ చేసిన వెంటనే స్పందిస్తూ మీ సమస్యకు నేనున్న మీ సమస్యను నేను దగ్గరుండి పరిష్కరిస్తాను అంటూ ధైర్యం ఇచ్చి సంబంధిత,స్థానిక కిందిస్థాయి అధికారులతో మాట్లాడి వెంట వెంటనే సమస్యలను పరిష్కరిస్తు అతి తక్కువ కాలంలో ప్రజల మన్ననలు పొందుతున్నారు కమీషనర్ సిర్ర నిత్యానంద.

**-కమిషనర్ హెూదా మరిచి ప్రజలకు సేవ చేస్తున్న సిర్ర నిత్యానంద**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్లంపేట పురపాలక సంఘం కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కమిషనర్ నిత్యానంద తన పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాకు సమస్యలు ఉన్నాయి మా సమస్యలు పరిష్కరించండి అంటూ ప్రభుత్వం కేటాయించిన ఫోన్ నెంబర్ కి కాల్ చేసి విన్నవించుకున్న వెంటనే నేనున్నానంటూ ధైర్యం ఇచ్చి సమస్యలను పరిష్కరిస్తున్న కమిషనర్ సార్ కి ప్రజలు నమస్కరిస్తున్నారు.

## ఇక మీసేవలో ఇసుక బుకింగ్



**అదిలాబాద్ :** ఇసుక సరఫరా విధానంపై తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. మీసేవా కేంద్రాల్లో బుకింగ్ చేసుకునే విధానాన్ని ప్రారంభించింది. వినియోగదారులు తమకు కావాల్సిన ఇసుకను నచ్చిన స్టాక్యార్డ్ నుంచి బుకింగ్ చేసుకోవచ్చు.రాష్ట్ర ప్రజలకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. మీసేవలో ఇసుక బుకింగ్ చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అంటే ఇసుక అవసరం ఉన్న వాళ్లు? నేరుగా మీసేవ కేంద్రాలను సందర్శించవచ్చు. ప్రాథమిక వివరాలతో సులభంగా బుకింగ్ చేసుకోవచ్చు.ఈ కొత్త విధానం ద్వారా సులభంగా నమోదు చేసుకోవచ్చు. ప్రజలు వారి సమీపంలోని మీసేవ కేంద్రాన్ని సందర్శించారు. మొబైల్ నంబర్ తప్పనిసరిగా ఉండాలి. ఆ తర్వాత ఇతర వివరాలను ఎంట్రీ చేస్తారు. ఏ ప్రాంతానికి ఇసుక కావాలనే వివరాలను స్పష్టంగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో జిల్లా, మండలం, గ్రామం, ల్యాండ్ మార్క్ తో పాటు పిన్ కోడ్ వివరాలను నమోదు చేయాలి. వీటితో పాటు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజును చెల్లిస్తే బుకింగ్ ప్రాసెస్ పూర్తవుతుంది.ఈ ఆన్ లైన్ విధానంలో తమకు కావాల్సిన ఇసుకను నచ్చిన స్టాక్యార్డ్ నుంచి బుకింగ్ చేసుకోవచ్చు. ఏ వెహికల్ లో కావాలంటే అందులో తెప్పించుకోవచ్చు. మీసేవా బుకింగ్ ద్వారా ఇసుక సరఫరా విధానంలో మరింత పారదర్శకత కూడాపెరిగే అవకాశం ఉంది. ఎలాంటి అక్రమాలకు అవకాశం లేకుండా? ఖాజానకు ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని సర్కార్ భావిస్తోంది.

## 'మనుస్మృతి' పేరుతో మహిళల హక్కులను హరించే కుట్ర.. మండిపడిన మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తోందని, మహిళా హక్కులను హరించేందుకు కుట్ర పన్నుతోందని తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే ఘోర ప్రయత్నం జరుగుతోందని ఆమె అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్టుగా బీజేపీ వాళ్ళకి రాజ్యాంగం కాదు, మనుస్మృతి కావాలి. మహిళల హక్కులను తొలగించే ప్రయత్నమే ఇది. ఈ మధ్య ఆరెస్సెస్ నేత దత్తాత్రేయ హొసబాలే 'సోషలిస్ట్', 'సెక్యులర్' అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుంచి తొలగించాలంటూ చేసిన వ్యాఖ్యలను తేలికగా తీసుకోవడానికి లేదు. ఎందుకంటే.. బీజేపీది భయంకరమైన భావజాలం అని రేఖ పేర్కొన్నారు. అంతేకాదు మనుస్మృతిలో మహిళల పరిస్థితి ఎలా ఉండేదో వివరించారు రేఖ. అమ్మాయిలను చదువుకోవడానికి అనుమతించేవారు కాదని, ఆస్తి మీద హక్కు లేదని,. వింతతువులకు పెళ్లి చేయడంపై నిషేధం ఉండేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అమ్మాయిలు ప్రేమ వివాహం చేసుకోవడం.. ఉద్యోగం చేయడం, స్వేచ్ఛగా జీవించడం వంటి వాటిని మనువాదులు నేరంగా పరిగణించేవాళ్లని రేఖ తెలిపారు.

# రక్తదాన శిబిరం విజయవంతం..

**డాక్టర్.బాలును ప్రత్యేకంగా అభినందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా**




**కామారెడ్డి,జూన్ 29(సూర్యరేఖ)** జాతీయ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ 12 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఐవిఎఫ్ సికింద్రాబాద్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన బెలిదె రవికుమార్,సభ్యులందరిని అభినందించడం జరిగింది. 12వ వార్షికోత్సవం సందర్భంగా విజయవంతంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్న ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,ను అభినందించారు. మూడు వేల యూనిట్ల రక్తాన్ని తలసేమియా చిన్నారుల కోసం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర కమిటీ నాయకులు పబ్బ చంద్ర శేఖర్,కటకం శ్రీనివాస్,డాక్టర్ నీల శ్రీధర్ ఐవిఎఫ్ సికింద్రాబాద్ జోన్ నాయకులు తిరువీధి ప్రభాకర్,నాగమల్ల సురేందర్ గుండా శ్రీనివాస్ కూనిశెట్టి వెంకటేశ్వరరావు,కొమ్మూరి భాస్కర్ బూశెట్టి శ్రీనివాస్,ఉప్పల వేణుగోపాల్ కోలా సురేష్,గంగాధర్,లు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో పోచమ్మకు కుమ్మరుల తొలి బోనం





**ఉప్పల్,జూన్29(సూర్యరేఖ)** ఉప్పల్ లో బోనాల సందడి మొదలైంది. ఆదివారం పోచమ్మకు కుమ్మరులు తొలి బోనం సమర్పించారు. కుమ్మరుల తొలి బోనంకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కుమ్మరి పెద్దలతో కలిసి ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గుమిడెల్లి నారాయణ గుమిడెల్లి యాదయ్య గుమిడెల్లి మల్లేష్, భాస్కర్ బుల్లెట్ కృష్ణ,గుమిడెల్లి రాజు,గుమిడేలి మహేష్ పొట్లూరి కృష్ణ,పొట్లూరి వెంకటేష్ పొట్లూరి శ్రీనివాస్ ,మహేష్,సదాసాయి భిక్షపతి గుమిడేలి శ్రీనివాస్,గుమిడెల్లి అశోక్ నర్సింహ మశెట్టి రాఘవేంద్ర సాయి రవి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల తర్వాత ఒక్కచోటికి..

**రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..**



**రాజేంద్రనగర్,జూన్29(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజులు...చేసే అల్లరి. స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు వారితో కలిసి ఆడిన ఆటలు చిన్న చిన్న గ్యాంగ్లు అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 40 ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా ఒకే వేదిక పైకి చేరిన ఉపాధ్యాయులు,విద్యార్థులు తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరినొకరు బాగోగులు అడిగి తెలుసుకున్నారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు. 1984-85 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఉప్పర్ పల్లి ఇంపిరియా బ్యాంకెట్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎనభై మంది విద్యార్థులు,వారి కుటుంబ సభ్యులు,ముగ్గురు ఉపాధ్యాయులు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. వాట్సప్ వేదికగా నెల నుంచి మిత్రులందరూ ఒకరినొకరు పరిచయం చేసుకుని ఈ కార్యక్రమం నిర్వహించుకున్నారు. మరణించిన తమ తోటి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుల మృతికి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అప్పట్లో వారికి విద్యా బోధన చేసిన టీచర్లను సాదరంగా ఆహ్వానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డవారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంతోషాలను గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ. తమలాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి,తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు విద్యార్థులకు నలభై సంవత్సరాల జ్ఞాపికలు అందజేశారు.

**-చాలా సంతోషంగా ఉంది.. ఉపాధ్యాయులు**

40 ఏళ్ల నుంచి యాభై సంవత్సరాల క్రితం రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుని తిరిగి అందరు కలసుకోవడం,ఈ సందర్భంగా తమను పిలిచి గౌరవించి సన్మానించడం సంతోషంగా ఉందని ఉపాద్యాయులు అనంతరెడ్డి,కమల,గాబ్రియేలమ్మ లు తెలిపారు. విద్యార్థులందరు తమను గుర్తు పెట్టుకుని ప్రేమతో ఆహ్వానించి గౌరవించి సన్మానించడం తమ హృదయాలను కలచివేసిందన్నారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులే తమ సంపద అన్నారు. మీరందరు తమను గుర్తు పెట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాజేంద్రనగర్ అంటే తమకెంతో అభిమానమన్నారు.

**-విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టిన కమల టీచర్**

చిన్న నాడు తమ వద్ద చదువుకున్న పూర్వ విద్యార్థులకు హిందీ ఉపాధ్యాయురాలు కమల మిఠాయిలు పంచి పెట్టారు. తమ పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వై.శ్రీధర్,ఎం.శ్రీనివాస్ యాదవ్ ఎండీ.షర్ఫుద్దీన్, బి.వేణుగోపాల్,సామ సుమన్ రెడ్డి,కాశీ విశ్వనాథ్ గౌడ్,ఎం.రాంబాబు యాదవ్,వేముల చక్ర పాణి,ఎస్. నర్సిహ్మారెడ్డి బి.ఆంజనేయులు ఎ.భీమయ్య, మంజూర్ అహ్మద్.కె.విజయ్ కుమార్,రవీందర్ షిండే ఎం.నాగభూషణం విజయలక్ష్మి,కె .సరోజ, వనితారెడ్డి రమాదేవి ఎన్.బాబు రావు,ఎ. సత్యనారాయణ,జి.చిమన్ లాల్,సయ్యద్ హిదాయతుల్లా షఫీ జయశ్రీ రాజేందర్,నాగ భూషణం,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలి..

**పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్**



**కామారెడ్డి,జూన్ 29(సూర్యరేఖ)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపునకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ అన్నారు. గాంధీభవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీతారావు అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో పాల్గొన్న ఆమె మాట్లాడారు. జిల్లా కమిటీ సభ్యులు అందరూ జిల్లా, నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు,ఇన్చార్జీలు డిసిసి,లతో కలిసి పనిచేయాలని సూచించారు. ౦౦జిల్లాలో నాయకులందరూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు సహకరించాలని తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు దిశా నిర్దేశం చేశారని జ్ఞానేశ్వరి తెలిపారు. అలాగే మండల కమిటీలు,జిల్లా కమిటీలలో 25 మంది సభ్యుల చొప్పున వేసుకోవాలని,అలాగే బూత్ కమిటీలు,పట్టణ కమిటీలు దాని కింద ఉన్న సబ్ కమిటీలు అన్ని త్వరలో పూర్తి చేసుకోవాలని ఆమె తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐకమత్యంగా ఉండి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆమె సూచించారు. కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ నాయకత్వంలో కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షురాలు ఐక్యమత్యంతో పనిచేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ పిలుపునిచ్చారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ..



**నిజాంపేట,జూన్29(సూర్యరేఖ)** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన వడ్ల లక్ష్మీ నరసవ్వ,కు 44వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగ రమేష్, ఉపాధ్యక్షులు బొజ్జ భాస్కర్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మసూద్ అలీ,మోహన్ రెడ్డి,అంబేద్కర్ సంఘము అధ్యక్షులు కుంచన రాజు,వడ్ల శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## గుల్ మోహర్ గార్డెన్స్ లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**ఉప్పల్,జూన్29 (సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ గార్డెన్స్ లో ఎన్నికైన నూతన కమిటీని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి,లు సన్మానించి అనంతరం కమిటీని పరిచయం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...గుల్ మోహర్ గార్డెన్స్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తా నని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు ఓపెన్ జిమ్, బొర్వెల్ స్పీడ్ బ్రేకర్లు వీధి దీపాలు,చెట్ల కొమ్మలను తొలగింపు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే పరిశీలించి సమస్యలు పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మారుతి ప్రధాన కార్యదర్శి శశికిరణ్, సాయిచంద్ ప్రవీణ్ రూపేష్ విజయశ్రీగాయత్రి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థినికి ల్యాప్ టాప్ అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి చేయూత..**

**ఉప్పల్,జూన్29 (సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ కి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రేణుక ముదిరాజ్ కూతురు సంధ్య సాంస్కృతి ఇంజనీరింగ్ కాలేజ్ లో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతుంది. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడి మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో సంధ్యకి ల్యాప్ టాప్ ని కుమ్మరు కుంటలోని వారి నివాసానికి వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...తన స్వంత నిధులతో పేద కుటుంబానికి అండగా నిలుస్తున్న గుడి మధుసూధన్ రెడ్డిని అందరూ స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించడం మధుసూదన్ రెడ్డి సేవా గుణానికి నిదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి చేసిన సేవా కార్యక్రమాల్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటికి ప్రభుత్వ పథకాల్ని అందించటమే ప్రజా పాలన ప్రథమ లక్ష్యం







**గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ "బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ లింగమయ్యనగర్ కాలనీలో పర్యటన**

**ఉప్పల్,జూన్29 (సూర్యరేఖ)** "బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ లింగమయ్యనగర్ కాలనీలో ఆదివారం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించడం జరిగింది,కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇప్పటి వరకు అమలు అయిన ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయో లేదా అని ఆరా తీయడం జరిగింది. పథకాలు అందనివారికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహ కారంతో ప్రతీ ఇంటికి ఆరు గారంటీలు అందేలా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ ఎం.ఏ.ముజీబ్ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్ మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్,పంజాల శ్రీనివాస్ కోయలకొండ రాజేష్ మల్లు కె.శివ మల్లాపూర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి ప్రిన్కు,వెంకట్ ఎం.రఘు సాయి ఎన్.సూరజ్ భరత్, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యజీవితంలో యోగా అనేది ఒక భాగం







**సఫైర్ అపార్ట్మెంట్ మహిళ అధ్యక్షురాలు చైత్రిక**

**శంకర్ పల్లి,జూన్29,(సూర్యరేఖ)** శంకర్ పల్లి మండల పరిధి మోకిల గ్రామంలోని సుభిషి సఫైర్ అపార్ట్మెంట్లో ప్రతి ఆదివారం నిర్వహించే యోగాకు ముఖ్యఅతిథిగా సఫైర్ అపార్ట్మెంట్మ మహిళ అధ్యక్షురాలు చైత్రిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యోగా అనేది నిత్యజీవితంలో ఒక భాగమైందని తెలిపారు. ప్రస్తుతం 175 దేశాల్లో యోగాను నిర్వహిస్తున్నారు. యోగ అనేది శ్వాస,ధ్యానము, అనేక భంగిమలతో కూడిన ప్రాచిన అభ్యాసము అని తెలియజేశారు. యోగా వలన శరీరానికి మనసుకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. శరీరాన్ని ఫిట్ గా ఉంచుతుంది. యోగ వలన మనసు ఆహ్లాదకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ అంజిరెడ్డి,అర్జున్ రెడ్డి,శశిధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ సమస్యలపై జలమండలి అధికారులతో కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ సమీక్ష సమావేశం..



**ఉప్పల్,జూన్29(సూర్యరేఖ)** నాచారం డివిజన్లోని భూగర్భ డ్రైనేజీలు,మంచినీటి సమస్యలపై జలమండలి మేనేజర్ సిరాజ్ తో పాటు కార్యాలయంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్లో కొత్తగా మంజూరైన భూగర్భ డ్రైనేజీ పనులను తొందరగా ప్రారంభమయ్యేలా సూచించడం జరిగింది. అలాగే ఇంకా మంజూరు కానీ పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్,విట్టల్ యాదవ్, భూపాల్ రెడ్డి,కట్ట బుచ్చన్నగౌడ్,ఖాదర్,జలమండలి సూపర్వైజర్లు శివ,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాట పోచమ్మతల్లికి బోనాలు..



**నిజాంపేట,జూన్29(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఆదివారం మున్నూరు కాపు పటేల్ బాజా,బుచ్చ వారి అధ్యర్యంలో బైండ్ల రాజుల నృత్య ప్రదర్శనల మధ్య ఊరేగింపుగా తరలి బాట పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆషాడ మాసం సందర్భంగా బాట పోచమ్మ తల్లికి మున్నూరు కాపు పటేల్ ఆధ్వర్యంలో అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో బోనాలను సమర్పించడం జరిగిందన్నారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని కోరుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపుకుల సభ్యులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరం..

**మందుముల పరమేశ్వర్‌రెడ్డి**



**ఉప్పల్,జూన్29(సూర్యరేఖ)** సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పులిగిరి భార్గవి రూ.42 వేలు,పళ్ళ రచన రూ.50 వేలు మామిళ్ళ అనిల్ యాదవ్ రూ.60 వేలు సుగుణమ్మ రూ.60 వేలు మంగమ్మ రూ.55 వేలు చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు ఎండి రఫిక్,వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, గరిక సుధాకర్,ప్రనిల్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, సత్యనారాయణ,మహేందర్ రెడ్డి,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అడ్మిషన్ల వెల్లువ..

**డిగ్రీలో చేరబోయే విద్యార్థులకు నేడు అవగాహనా కార్యక్రమం..**

**దోస్త్ మూడవ దశలో డిగ్రీ కళాశాలలో సీట్ పొందిన వారు జూలై 1 లోపు కళాశాలని సందర్శించాలి..**



**ఉప్పల్,జూన్29(సూర్యరేఖ)** డిగ్రీ కళాశాలలకు దోస్త్ ద్వారా జరుగుతున్న అడ్మిషన్ల ప్రక్రియలో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు విద్యార్థుల నుండి దరఖాస్తులు వెల్లువెత్తాయి. దోస్త్ మూడవ దశలో 100 శాతం సీట్ల కేటాయింపు పొందిన 04 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకటిగా రాష్ట్ర స్థాయిలో నిలిచింది. దోస్త్ మూడవదశలో అనుమతించబడిన సీట్లకు అన్నింటికి 100 శాతం దరఖాస్తులు సాధించడం జరిగిందని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో సీట్లు కేటాయించడిన విద్యార్థులంతా జూలై 01 లోపు కళాశాల కార్యాలయంలో తమ సర్టిఫికేట్ ల జీరాక్స్ లు,ఇంటర్ టిసి ఒరిజినల్ ఇవ్వాల్సి ఉంటుందని,అడ్మిషన్ల దోస్త్ సమన్వయకర్త జె.విశ్వనాథ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అనేకమంది విద్యార్థులు కళాశాలలో చేరాలని కోరుకున్నా ..అందరికీ అవకాశం కల్పించలేక పోయామని అలాంటి విద్యార్థులంతా మరోసారి కళాశాలని సందర్శిస్తే సరైన మార్గనిర్దేశనం చేస్తామని వారు తెలియజేశారు. ఈ విద్యాసంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరబోయే విద్యార్థులందరి కోసం తెలంగాణా ఉన్నత విద్యామండలి టీశాట్ భాగస్వామ్యంతో యూట్యూబ్ లైవ్ వేదికగా సోమవారం ఉదయం 11 గంటలకు ఒక అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేసిందని వారు తెలియజేశారు. విద్యార్థులు,వారి తల్లిదండ్రులు దీనిలో పాల్గొని,తమ భవిష్యత్ ప్రణాళికను గూర్చి 040-2354032 6/726 ద్వారా సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

# శ్రీరమణపురం కాలనీలో రోడ్డు పనులను పరిశీలించిన కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు





**ఉప్పల్,జూన్29(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ శ్రీరమణపురం కాలనీలో కొనసాగుతున్న సిసి రోడ్డు పనులను కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం పరిశీలించారు.శ్రీరమణపురంకాలనీ అధ్యక్షులు సందిల రాములు,గడ్డం రవికుమార్ వి.త్రిమూర్తులు, వి.లక్ష్మా రెడ్డి జి.రామకృష్ణ శ్రీఏ.సుధాకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను కోరారు. కాలనీవాసులకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.కాలనీలో మిగిలి ఉన్న రోడ్లను త్వరగా నిధులు మంజూరు చేసి ప్రారంభించాలని అధికారులకు ప్రజాప్రతినిధులను కోరారు.

# ఉప్పల్ లో పోచమ్మకు తొలి బోనం సమర్పించిన కుమ్మరులు





ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి,కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, లు

**ఉప్పల్,జూన్ 29 (సూర్యరేఖ)** ఉప్పల్ పోచమ్మ అమ్మవారికి కుమ్మరుల తొలి బోనం సమర్పణ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఉప్పల్ కుమ్మరి సంఘం పెద్దలతో కలిసి ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పోచమ్మకు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం కార్పోరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...ఉప్పల్ కుమ్మర్లు పోచమ్మ అమ్మవారికి తొలి బోనం సమర్పించడం ఒక ఆనవాయితీగా వస్తున్నదని,కానీ ప్రతి సంవత్సరం ఉప్పల్ కుమ్మరులు అమ్మవారికి మొదటి బోనం గోలుకొండలో సమర్పించే వారిని,కానీ ఈ సంవత్సరం నుండి పోచమ్మ అమ్మవారికి తొలి బోనం ఉప్పల్లోనే సమర్పించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ సంవత్సరం నుండి కుమ్మరుల తొలి బోనం ఉప్పల్ పోచమ్మ అమ్మవారికి ఉప్పల్లోనే సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమిడెల్లి నారాయణ గుమిడెల్లి మల్లేష్,గుమిడెల్లి యాదయ్య భాస్కర్ బుల్లెట్ కృష్ణ,గుమిడెల్లి రాజు,గుమిడేలి మహేష్ పొట్లూరి కృష్ణ,పొట్లూరి వెంకటేష్,పొట్లూరి శ్రీనివాస్,మహేష్,సదాసాయి భిక్షపతి,గుమిడేలి శ్రీనివాస్,గుమిడెల్లి అశోక్ నర్సింహ,మశెట్టి రాఘవేంద్ర,సాయి రవి ఉపేందర్,పెద్ద ఎత్తున మహిళలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోకొండ జగన్ ముద్దం శ్రీనివాస్ యాదవ్,బింగి శ్రీనివాస్ మార్క శ్రీనివాస్ బాలకృష్ణ గౌడ్ గణేష్ శ్యామ్ నర్సింగ్ నేత కుమార్,బాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన వీడియో ప్రదర్శన





డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణిందర్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి

**ఉప్పల్,జూన్ 29 (సూర్యరేఖ)** ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన,మన్ కి బాత్ కార్యక్రమాన్ని ఉప్పల్ డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణింద్ర నేతృత్వంలో ఉప్పల్ గాంధీ బొమ్మ వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన వీడియో ప్రదర్శిస్తూ ప్రజలకి కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి తెలియజేస్తూ ప్రదర్శించడం జరిగింది. అనంతరం మన్ కి బాత్ లైవ్ ప్రోగ్రాం వీక్షించడం జరిగింది.తదుపరి ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు ఫణీంద్ర ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్,ల ఆధ్వర్యంలో కుమ్మరి బస్తి,మహంకాళి బస్తీ చాకలిబస్తీ యువకులను శిల్పారెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు ధర్మారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు మారినేని ఫణీంద్ర మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వం బలపరిచే విధంగా ఇంకా ముందు ముందు యువకులు అధిక సంఖ్యలో పార్టీలో చేరుతారని ఉప్పల్ బిజెపి ఎల్లవేళలా ప్రజలకి అండగా నిలవడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ,కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని అన్నారు. రానున్న రోజుల్లో ఉప్పల్ డివిజన్ మరింత బలోపేతంగా చేస్తామని,ఉప్పల్ గడ్డ బిజెపి అడ్డగా మారుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శామీపెట్ ధర్మారెడ్డి బలవంత చారి,చోలేటి బ్రహ్మాచారి, రామోజీ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్,శ్రీధర్ గుప్తా, డివిజన్ కోశాధికారి దువ్వాళ రమేష్ డివిజన్ ఉపాధ్యక్షులు భవిష్ ప్రసాద్,నామ అనిత ప్రధాన కార్యదర్శి నామ శ్రవణ్,సీనియర్ నాయకులు గౌరిగ వెంకటేష్,ఆడెపు రమేష్ పునీందర్ అంజి రెడ్డి, మద్దెల పద్మ,గౌరిగి శ్రీనివాస్ మేకల దయాకర్ రెడ్డి, కట్ట కృష్ణారెడ్డి విజయ్ స్వామిగౌడ్ వెంకట్,రాహుల్, భాగ్యరాజ్ రాజు చారి,బర్ల మహేష్,ఉదయ్ చారి, మహేష్ గౌడ్ శైలజ, వాణి లలిత,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన..

**ఉప్పల్,జూన్29 (సూర్యరేఖ)**ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీనిలయ అకాడమీ అఫ్ కూచిపూడి గురువు గీత మాధురి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది.గజవదాన,జయము జయము కౌత్వం,వన్దే వసుదేవం,జతిస్వరం, కులుకగనడవరో నందకధర మరకత దేశథిల్లానా అంశాలను యశస్వినీ,లలిత,విద్య,చార్వి,రాహిత్య, ప్రణవి లాస్య నవ్య హర్షిని మోహన,రేఖ,పవిత్ర, మల్లికా అంబుజా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## నాచారం డివిజన్ సమస్యలపై జలమండలి అధికారులతో కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ సమీక్ష సమావేశం..



**ఉప్పల్,జూన్ 29 (సూర్యరేఖ)** నాచారం డివిజన్లోని భూగర్భ డ్రైనేజీలు మంచినీటి సమస్యలపై జలమండలి మేనేజర్ సిరాజ్ తో పాటు కార్యాలయంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్లో కొత్తగా మంజూరైన భూగర్భ డ్రైనేజీ పనులను తొందరగా ప్రారంభమయ్యేలా సూచించడం జరిగింది. అలాగే ఇంకా మంజూరు కానీ పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ విట్టల్ యాదవ్, భూపాల్ రెడ్డి,కట్ట బుచ్చన్నగౌడ్ ఖాదర్, జలమండలి సూపర్వైజర్లు శివ,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఓబిసి మోర్చ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ సహకార్యదర్శి ప్రభు పూజారి అమ్మవారికి ప్రత్యేక పూజలు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 29 (సూర్యరేఖ)**ఆషాఢమాస బోనాల పర్వదినం సందర్భంగా గోల్కొండ శ్రీజగదాంబిక మహాకాళి అమ్మకి రెండో పూజ నేపథ్యంలో బిజెపి ఓబిసి మోర్చ తెలంగాణ రాష్ట్ర కార్యాలయ సహకార్యదర్శి ప్రభు పూజారి కుటుంభం సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పాలకుర్తి సులోచన మృతి..రాఘవేందర్ గౌడ్ కుటుంబానికి తీరని లోటు..

కూన శ్రీశైలం గౌడ్

దశదిన కర్మ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్,జూన్29(సూర్యరేఖ)** మేడ్చల్ పురపాలక సంఘం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,18వ వార్డు మాజీ కౌన్సిలర్ పాలకుర్తి రాఘవేందర్ గౌడ్ తల్లి పాలకుర్తి సులోచన ఇటీవల మరణించారు.దీంతో ఆదివారం అత్వెల్లి గ్రామంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే,మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి,కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,లు పాల్గొని పాలకుర్తి సులోచన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మంచితనానికి మారుపేరుగా నిలిచిన పాలకుర్తి సులోచన మృతి రాఘవేందర్ గౌడ్ కుటుంబానికి తీరని లోటన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## గోశాలకు పశుగ్రాసం అందజేత..



**శివంపేట:జూన్29 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా శివంపేట మండలంలోని దొంతి గ్రామంలోని శ్రీవేణుగోపాల స్వామి దేవాలయం లోని గోవులు గోస చూడలేక పశుగ్రాసాన్ని వనముల నరేష్,వనముల ఓంకార్ నర్సాపూర్ వాస్తవ్యులు వారి తండ్రిగారైనటువంటి వనముల దొంతి రాములు జ్ఞాపకార్థం గోమాతలకు 100 మోపుల గ్రాసం వాటికి ఇవ్వడం జరిగింది. కమిటీ సభ్యులు బజరంగి అంజి ద్వారా తెలుసుకొని గ్రాసము తెప్పించుకున్నందుకు గోశాల ఫౌండర్ శ్రీసుబ్రహ్మణ్య శర్మ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ





## న్యాయవాది నల్లుల సంగీత ఆధ్వర్యంలో పంపిణీ.

**బెల్లంపల్లి,జూన్29(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ ఎంపిక పోటీలకు హాజరైన క్రీడాకారులకు మోడీ క్యాంటీన్ ద్వారా న్యాయవాది నల్లుల సంగీత ఆధ్వర్యంలో ఉదయం అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు మనోధైర్యం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... మోడీ క్యాంటీన్ అంటే ప్రజాసేవ కోసమే అని, బీదవారికి విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజలకు అండదండలుగా ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం మొదలుపెట్టామని తెలిపారు. భారత దేశం మోడీ అభివృద్ధి చూసి ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నా యని,ఆ గొప్పతనం మోడీది అని,అందుకే మోడీ అంటే ప్రజల్లో అపార నమ్మకం అని ఈ సందర్భంగా వారు తెలిపారు.మోడీ క్యాంటీన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందిస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీతోనే దేశాభివృద్ధి..

**మన్‌కీ బాత్‌ను వీక్షించిన బీజేపీ శ్రేణులు..**
**బీజేపీ ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి**



**రాజేంద్రనగర్,జూన్29(సూర్యరేఖ)** ప్రధాని మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్-2 లక్ష్మీగూడలో అడికె రాజు నివాసంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.బీజేపీ డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జోగు రవి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ద్వారా ప్రధాని మోదీ అనేక విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని చెప్పారు.ప్రధాని మోదీ జాతిని ఉద్దేశించి గొప్ప సందేశాన్ని ఇచ్చారని పేర్కొన్నారు.అన్ని రంగాల్లో దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టే సత్తా కేవలం మోదీకే ఉందన్నారు.ప్రజలు బీజేపీ నాయకత్వాన్నే నేటికీ కోరుకుంటున్నారని తెలిపారు.నాడు ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేసుకున్నారు.1975-77 నాటి ఎమర్జెన్సీ దుశ్చరిత్ర పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని,న్యాయవ్యవస్థను అణిచివేయడం ఎంత ప్రమాదకరమో ప్రజలకు వివరించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు తెలిపారు.ఆరోగ్యంగా ఉండేందుకు రోజువారీగా యోగా చేయాలని సూచించారన్నారు.భారత్ అధికారికంగా ట్రాకోమా అనే కంటి వ్యాధి నుండి పూర్తిగా విముక్తి పొందిందని ప్రకటించారు.ఇది దేశ ఆరోగ్య రంగానికి గొప్ప విజయంగా చెప్పారు. అమరనాథ్ యాత్ర జూలై 3 నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. యాత్రలు పుణ్యక్షేత్ర సందర్శనలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. చెనాబ్ బ్రిడ్జ్ నిర్మాణంలో పని చేసిన కార్మికులను ప్రశంసించారు.తెలంగాణాలో 3 వేల ప్రత్యేక అవసరాలు కలిగిన వారు పాల్గొన్న ఘటనను ప్రస్తావించారు. మేఘాలయ ఇరి సిల్క్ కు జీఐ ట్యాగ్ లభించిందని చెప్పారు.2015లో 25 కోట్ల మంది మాత్రమే సామాజిక భద్రత కింద ఉండగా,2025 నాటికి 95 కోట్లకు పైగా పెరిగిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అడికె మహేందర్,బాల శ్రీనివాస్ యాదవ్,జోగు విజయ్ జున్ను పవన్,శివ శంకర్,అరుణ్ కుమార్,ప్రేమ్ కుమార్,అభిలాష్,డి. వేణు తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమంతో మరింత దగ్గరైన ప్రధాని మోడీ




**మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ నాయకులు**
**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**

**రాజేంద్రనగర్,జూన్29(సూర్యరేఖ)** మన్ కీ బాత్ కార్యక్రమంతో ప్రధాని మోడీ దేశ ప్రజలకు మరింత దగ్గరయ్యారని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు.ఆదివారం అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడలో వీక్షించారు.ఈ కార్యక్రమం డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ..ప్రధాని మోడీ సారథ్యం పట్ల ఆసక్తిగా ఉన్నారని తెలిపారు.ప్రధాని మోదీ ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు.ప్రధాని మోడీ దేశంలో జరుగుతున్న అనేక గుణాత్మక మార్పులను వివరించారని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని కోరినట్లు తెలిపారు.ప్రధాని నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమం మాత్రమే కాదని,దేశ ప్రజలంతా ఆలోచనలు పంచుకునే మహత్తర వేదిక అని పేర్కొన్నారు.ప్రధాని మాట్లాడిన విషయాలను ప్రజలకు వివరించి అర్థమయ్యేలా చెప్పాలన్నారు.దాదాపు పదేళ్ల క్రితం మొదలైన ఈ కార్యక్రమం ఏటేట మరింత విస్తరిస్తోందని చెప్పారు.చాలామంది యోగాను తమ జీవితంలో భాగం చేసుకుంటున్నారని నరేంద్ర మోడీ చెప్పడం జరిగిందని వెల్లడించారు.50 ఏళ్ల క్రితం దేశంలో ఎమర్జెన్సీ విధించిన వాళ్లు రాజ్యాంగాన్ని హత్య చేయడంతోపాటు న్యాయ విభాగాన్ని బానిసగా మార్చుకోవాలనుకున్నారని ప్రధాని మోదీ విమర్శించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,జిల్లా సెక్రెటరీ కొమురయ్య విజయ్ సుధాకర్ రాజశేఖర్,జి రాజు రాము సతీష్ శ్రీకాంత్ చారి కిరణ్ చారి ప్రవీణ్ భరత్ సుధాకర్ రెడ్డి రవి వినోద్ హనుమంత్ రెడ్డి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన బోనాల ఉత్సవాలు..

**ఘనంగా విష్ణు శౌర్య బోనాలు..**
**అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు.. తీర్చుకున్న భక్తులు**



**మేడ్చల్,జూన్29(సూర్యరేఖ)** ప్రతి సంవత్సరం ఆషాడ మాసం మొదటి ఆదివారం నిర్వహించే విష్ణు శౌర్య బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని సూర్యనగర్ కాలనీ నుండి ఏడుగుళ్ల దేవాలయం వరకు పల్లకి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు.అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా విష్ణుశౌర్య మాట్లాడుతూ... తెలంగాణలో అమ్మవారిని పూజించే ఉత్సవం బోనాల పండుగ అని సంస్కృతీ సంప్రదాయాలు కలబోసిన గ్రామదేవతల పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వేడుకకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారని తెలిపారు.

## అమ్మవారికి బోనం సమర్పించిన గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు మొగలి లింగం

**పాల్గొన్న గాంధీనగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు**



**ఉప్పల్,జూన్ 29 (సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆత్మీయుల ఆత్మ బంధువు,గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు మొగలి లింగం బద్ది పోచమ్మ అమ్మ వారికి ఆదివారం బోనం సమర్పించారు.పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,గాంధీనగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్,గాంధీనగర్ మాజీ అధ్యక్షులు బబ్బు గంగాధర్,బొట్టుపల్లి రవి, గాంధీనగర్ ఉపాధ్యక్షులు రమేష్,ఎర్ర బిక్షపతి, బొడ్డుపల్లి శీను,బొడ్డుపల్లి శివకుమార్,శంకర్,చిన్న పాల్గొనారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మొగలి లింగం కాలనీ గౌరవ అధ్యక్షులు ఎం.డి.రఫిక్ ను కాలనీ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు.

## ఈసారి బీజేపీకి అవకాశం ఇవ్వండి..

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**



**కామారెడ్డి,జూన్ 29(సూర్యరేఖ)** వచ్చే ఎన్నికల్లో బీజేపీకి అధికారం ఇవ్వాలని కేంద్ర మంత్రి,ఎంపీ బండి సంజయ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రైతును రాజును చేయడమే మోదీ సర్కారు లక్ష్యమని,అందుచేత బీజేపీకి అధికారం ఇవ్వాలని బండి సంజయ్ విన్నవించారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగిన రైతు మహా సమ్మేళన సభలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి,కేంద్ర మంత్రి బండి సంజయ్ నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,ఎమ్మెల్సీలు మల్కా కుమారయ్య, అంజిరెడ్డి పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కులచారి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దాన్పాల్ సూర్యనారాయణగుప్తాతో కలిసి కేంద్ర మంత్రి అమిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దీనిలో భాగంగా ఇందూరు రైతు మహా సమ్మేళన సభలో బండి సంజయ్ ప్రసంగించారు. రైతును రాజును చేయడమే మోదీ సర్కారు లక్ష్యం.పసుపు బోర్డు సాధించుకున్న ఇందూర్ రైతులు హీరోలు. ధర్మపురి అరవింద్ పసుపు అరవింద్ అయ్యారు' అని బండి సంజయ్ పేర్కొన్నారు.బండి సంజయ్న ప్రసంగానికి ఆహ్వానించిన క్రమంలో సభ చప్పట్లతో దద్దరిల్లింది. ప్రజా స్పందనను ఆస్వాదిస్తూ బండి సంజయ్ ప్రసంగాన్ని ఆలకించారు నిజామాబాద్ జిల్లా ప్రజలు గొప్పోళ్ళని మీరు కొట్లాడి సాధించుకున్న మీరంతా లేచి అమిత్ షాకు ధన్యవాదాలు తెలిపాలని కోరుతూ చప్పట్లు కొట్టాలని,అందరు లేచి నిలబడి చప్పట్లు కొట్టాలని ఆయన అన్నారు. ఇందూరు రైతులు హీరోలని మీరు చేసిన ఉద్యమాలు మామూలు కాదు అరవిందును అంతా పసుపు అరవింద్ అంటున్నారు.మాది రైతు ప్రభుత్వం రైతును రాజును చేయాలని కానీ రైతును రారాజు మహారాజు చేయాలనేదే మోడీ సర్కార్ నినాదామని అన్నారు.తెలంగాణ ప్రజలారా మీ అందరిని ఒకటే అడుగుతున్న అందరికీ ఇచ్చారు అవకాశం ఈసారి భారతీయ జనతా పార్టీకి ఇవ్వండి అధికారం అని బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు సీతక్క జాతీయ పక్షి బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అర్బన్ ఎమ్మెల్యే దాన్పాల్ సూర్యనారాయణ గుప్తా జాతీయ పసుపు బోర్డు కేంద్ర కార్యాలయ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు

# మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం





**ఆపరేషన్ సింధూర్ విజయం చిహ్నంగా సింధూర్ కాలనీ**
**నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జూన్29(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని అన్ని కాలనీల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.లక్ష్మీగూడ వాంబే కాలనీలో నూతనంగా నిర్మించిన కాలనీకి సింధూర్ కాలనీ ఆవిష్కరణ బోర్డును స్థానిక ప్రజలు నాయకుల కోరిక మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అదేవిధంగా తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వారి బస్తీలో జరిగిన నూతన సీసీ రోడ్ల పనులు అదేవిధంగా అన్ని విభాగాలలో మరమ్మతు పనులకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.వారికి ఘనంగా సన్మానిస్తూ వారి చేతుల మీదుగా నూతన కాలనీ బోర్డు ప్రారంభించారు.బీజేపీ పార్టీపై అభిమానం అదే విధంగా నరేంద్రమోడీ నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ విజయం త్రివిధ దళాలకు వందనం మన



దేశ ఐక్యతకు,వీర పోరాటానికి చిహ్నంగా వారి కాలనీ పేరును సింధూర్ కాలనీగా ప్రకటించారు. అండగా ఉంటూ ఎన్నో ఏళ్లగా పరిష్కారం కానీ సమస్యలను పరిష్కరించి నూతన రోడ్లు వేయించి కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించినందుకు కార్పొరేటర్ కు కాలనీవాసులందరూ మరొక సారి కృతజ్ఞతలు తెలియజేసి ధన్యవాదాలు తెలిపారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడికె జనార్ధన్ సుబ్బారెడ్డి మనీష్ తివారి మధుసూదన్ రెడ్డి,ఉజ్వల్,అడికే శివ సంతోష్,శ్రీధర్ రెడ్డి,ఓం ప్రకాష్,సంపత్ మనీష్ రత్నాకర్,శంకర్ రెడ్డి,మహేష్,బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలపై రచ్చబండ..

**రచ్చబండతో కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించిన బీజేపీ నాయకులు..**



**రాజేంద్రనగర్,జూన్29(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,జిల్లా సెక్రెటరీ కొమురయ్య,లు అన్నారు.అత్తాపూర్ డివిజన్ లో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రచ్చబండ పేరుతో భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన చేసిన అభివృద్ధి పనులను అలాగే పథకంను కరపత్రం ద్వారా ప్రజలకు అందిస్తూ డోర్ టు డోర్ నిర్వహించారు.ఈ కార్యక్రమం అత్తాపూర్ డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రధాని మోదీ కృషితో దేశ కీర్తి ప్రతిష్టలు పెరిగాయని కొనియాడారు.ముఖ్యంగా మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు కోసం ప్రధాని పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోంది.గత 11 ఏళ్లలో ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి సామాన్యుడి జీవితంలో మార్పు తీసుకొచ్చాయని వివరించారు.స్వచ్ఛ భారత్ పీఎం కిసాన్,ఉజ్వలా యోజన,జనధన్ యోజన ముద్రా లోన్లు,స్టార్టప్ ఇండియా,డిజిటల్ ఇండియా వంటి పథకాల వల్ల గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల్లో గణనీయమైన అభివృద్ధి చోటుచేసుకుందన్నారు.ఈ కార్యక్రమంలో కే.సుధాకర్,రాజశేఖర్,విజయ్,కిరణ్ చారి,జి రాజు,పి.వెంకట్ రెడ్డి ఆర్.జగన్,శశికాంత్ శర్మ,విమల్ శర్మ,విజయ స్వామి,ఉమా,గుర్పీత్ సింగ్,నరేష్,లక్ష్మారెడ్డి,ప్రవీణ్,సతీష్,శ్రీను,రాము, విజయరావత్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9 దేశవ్యాప్త సమ్మెకు జేఏసి పిలుపు






**బెల్లంపల్లి,జూన్29(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధమైన నాలుగు లేబర్ కోడ్,లను తక్షణమే రద్దు చేయాలని, జులై 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని జేఏసి పిలుపునిచ్చారు. హెచ్ఎంఎస్ కార్యాలయంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ. జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను సింగరేణి కార్మికులు విజయవంతం విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటుకు అప్పజెప్పడమే ధ్యేయంగా బి.జె.పి. ప్రభుత్వం పనిచేస్తుందని కార్మిక హక్కులను కాలరాసి 40కోడ్ లను కుదించి 4కోడ్లగా మార్చి కార్మికరంగానికి ద్రోహంతలపగడుతున్న ఎన్డిఏ ప్రభుత్వ తీరును ఐక్యకార్మిక కూటమి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని జేఏసీ నాయకులు తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు దశాబ్దకాలంగా సింగరేణి కుంటుపడిందన్నారు. కార్మికులు 2013లో 78 వేలమంది కార్మికులుంటే 2025లో 39 వేలమందికి కుదింపపడిందన్నారు. గనులు సగానికి సగంమూత పడ్డాయి.సింగరేణి సంస్థ వందలకోట్లతో అణ్వేషించిన మన గనులను సింగరేణి సంస్థకు అలాటుమెంటు చేయకుండా తధ్వారా ప్రైవేటు సంస్థలకు దారాధత్తం చేయడానికి బొగ్గుబాయిలను 12 యేండ్లనుండి మనకు కాకుండా చేయడం జరిగిందన్నారు.దీనికి వ్యతిరేకంగా ఉధ్యమించాలని సింగరేణి కార్మికులకు పిలుపునిచ్చారు.12 యేండ్లనుండి సింగరేణికి ఒక్క బొగ్గగనిని రాకుండా చేయడం,తెలంగాణకు ద్రోహం చేయడమేనని తెలిపారు.ఇటువంటి కుట్రలు,ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జూలై 9న తలబెట్టిన దేశవ్యాప్త బొగ్గుగనుల సమ్మెను విజయవంతం చేయడానికి సింగరేణి కార్మికులందరూ ఏకతాటిపై నిలబడి సమ్మెను విజయవంతం చేయాలని ఉధ్యమ జేఏసీ యూనియన్లన్నీ పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నాయకులు మందమర్రి వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్,ఎర్ర శ్రీనివాసరెడ్డి, సదానందం జెల్లిరాజేష్ ఐ.ఎఫ్.టి. యు.జిల్లా ప్రెసిడెంట్ టి.శ్రీనివాస్ ఎం.డి.జాఫర్, మేకల సురేందర్ మనోహర్ టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనిరాంసింగ్,వాసాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు జూలై1వ రిపోర్ట్ చేయాలి..

**ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్**



**బెల్లంపల్లి,జూన్ 29 (సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లలో భాగంగా మూడవ విడతలో సీట్లు పొందిన విద్యార్థులు జూలై 1వ తేదీలోగా కళాశాలలో ఒరిజినల్ టిసి సమర్పించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకొని సీటు కన్ఫామ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్,దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి కోరారు.కళాశాలలో బిఏ,బీకాం టాక్సేషన్,బీకాం బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్సూరెన్స్,బీకాం కంప్యూటర్స్,బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్,బీఎస్సీ లైఫ్ సైన్సెస్ తదితర కోర్సులలో విద్యార్థులకు జూన్ 28న సీట్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.1వ తేదీ దాటితే డిగ్రీ సీటును కోల్పోవాల్సి వస్తుందని చెప్పారు.కావున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నంబర్ 9959269975లో సంప్రదించగలరని సూచించారు.

## అరవింద్ కుమార్ గౌడ్ అమ్మవారికి వెండి కవచము,కిరీటము,అభయాస్త్రాలకు వెండి బహుకరణ..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 29 (సూర్యరేఖ)** తెలుగుదేశం పార్టీ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు,ప్రముఖ సంఘ సేవకులు,శ్రీనల్లపోచమ్మ మహంకాళి దేవాలయ కమిటీ గౌరవ సలహాదారులు అరవింద్ కుమార్ గౌడ్ నటరాజ్ నగర్ లో కొలువైన శ్రీనల్లపోచమ్మ అమ్మవారికి వెండి కవచము వెండి కిరీటము,అభయాస్త్రాలకు సుమారు కిలో 2.220గ్రాముల వెండిని కమిటీ సభ్యుల సమక్షంలో ఆదివారం అందజేశారు.వీటిని కమిటీ సభ్యులు వీలైనంత తొందరలో అమ్మవారికి ఆభరణాలు చేయించడం జరుగుతుంది.వెండిని ఇచ్చినటువంటి దాతకు ఆలయ కమిటీ అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్,కోశాధికారి డి.గోపాల్ సభ్యుల బృందం తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అరవింద్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా శాలువతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సలహాలు దారులు చంద్రశేఖర్,వేణు ముదిరాజ్ వేణు కుమార్ గౌడ్,కట్ట నర్సింగ్ రావు,నిరంజన్ బాబు నందకిషోర్, ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు,అంజయ్య రమేష్ జయరాం రాకేష్,రాజు,కుమారస్వామి పాపయ్య,రాంకుమార్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

## జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి..

**మహమ్మద్ ఇలియాస్ అలీ**



**కామారెడ్డి,జూన్ 29(సూర్యరేఖ)**మహా టీవీ న్యూస్ ఛానల్ పై భారత రాష్ట్ర సమితి కార్యకర్తల దాడిని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. హైదరాబాదులో మహా చానల్ ప్రధాన కార్యాలయంలో జర్నలిస్టులు పనిచేస్తున్న సమయంలో భారత రాష్ట్ర సమితి నాయకులు పెద్దపెద్ద రాళ్లతో యుద్ధంశానికి పాల్పడటం బీభత్సం సృష్టించడం దుర్మార్గమని ఇలియాస్ అలీ అన్నారు ఇది మమ్ముట్టికి మీడియా స్వేచ్ఛపై తీవ్రమైన దాడి అని వాక్యానించారు దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ఇలియాస్ అలీ డిమాండ్ చేశారు.

# అభివృద్ధిని విస్మరించిన ఎమ్మెల్యే..

## ఎమ్మెల్యే,కార్పొరేటర్ నిర్లక్ష్యంతో నర్సాబాయికుంట అభివృద్ధి శూన్యం..

## మండిపడ్డ మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్







**రాజేంద్రనగర్,జూన్29(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు శుభోదయం కార్యక్రమం మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి సాయిబాబానగర్ ఆదర్శనగర్ (వడ్డెరబస్తీ) నర్సాబాయికుంట,ను సందర్శించడం జరిగింది. అందులో భాగంగా నర్సబాయికుంట అభివృద్ధి కోసం 2016 సంవత్సరంలో స్థానిక ఎమ్మెల్యే కార్పొ రేటర్,నర్సాబాయికుంట సుందరీకరణలో భాగంగా పార్క్,వాకింగ్ ట్రాక్ నిర్మించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలన్న ఉద్దేశంతో ఆ పనుల కోసం అప్పటి ప్రభుత్వం రూ.1.15 కోట్ల నిధులు మంజూరు చేశారు.కానీ దానికి ఖర్చు చేసిన రూ.1.15 కోట్లు ఖర్చయినా సరే పార్కు రెడీ కాలేదని,ప్రజలకు అందుబాటులోకి ఇప్పటి వరకు రాలేదన్నారు.ఎలా ఉన్న నర్సాభాయికుంట మురికి నీరుతో అలాగే ఉంది,మళ్లీ కోటి రూపాయలు మంజూరు చేసి రెండు కోట్లపై చిలుకు ఖర్చుచేసినా కాని నర్సబాయికుంట సుందరీకరణ దేవుడెరుగు కానీ,మురికి కుంటలా తయారై అక్కడి ప్రజలు మాత్రం దోమల కాటుకు రోగాలతో ఆస్పత్రి ఫాలు అవుతున్నారు.అధికార పార్టీకి చెందిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభివృద్ధిని విస్మరించి సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఎస్.వెంకటేష్ ఆరోపించారు. రూ.2 కోట్ల ప్రజాధనం ఎవరి జేబులోకి వెళ్లాయో స్థానిక కార్పొరేటర్,ఎమ్మెల్యే ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సాయిబాబానగర్ నుండి శివరాంపల్లి రైల్వే స్టేషన్ వరకు ఉన్న రహదారి పక్కన ఫుట్ పాత్ ను ఆక్రమించుకొని కొందరు సొంత అవసరాలకు వాడుకుంటున్నారన్నారు. కొందరు రోడ్డుకు అడ్డంగా పెద్ద పెద్ద లారీలను అడ్డుపెట్టి రోడ్డు మీదనే కట్టెల వ్యాపారం చేస్తున్నారని,ఎన్నిసార్లు స్థానిక నాయకులు అధికారులకు చెప్పిన దున్నపోతు మీద వాన పడ్డట్టు పెడచెవిన పెడుతున్నారే తప్ప కట్టెల వ్యాపారిపై చర్య తీసుకుందాం అన్న సోయి కూడా లేదన్నారు. కొందరు స్థానిక నాయకులు అక్కడి వ్యాపారులతో కక్కుర్తి పడి వారిపై చర్య తీసుకోకుండా అడ్డుపడుతున్నారని,స్థానిక ప్రజలు వాపోయినట్లు వివరించారు.స్థానిక కార్పొరేటర్ కు ఆదర్శనగర్ వడ్డెర బస్తీ ప్రధాన రహదారిపై మూడు సంవత్సరాల క్రితం సివరెజ్ పైపుల గురించి రోడ్డును తవ్వి ప్యాచ్ వర్క్ కూడా చేయకుండా వదిలేయడంతో పాదాచారులతో పాటు టూ వీలర్,ఫోర్ వీలర్ స్కూల్ వాహనాదారులకు నరకం ఎట్లుందో ఆ రహదారి వెంబడి వెళ్తే తెలుస్తుందన్నారు.ఇప్పటికైనా స్థానిక కార్పొరేటర్,ఎమ్మెల్యే శ్రద్ధ వహించి కట్టెల వ్యాపారిపై చర్య తీసుకుని ఆదర్శనగర్ (వడ్డెర బస్తీ)వద్ద ప్యాచ్ వర్క్ చేయాలని కోరారు. ఇప్పటికైన ప్రభుత్వం దీనిమీద చర్యలు చెపట్టి స్థానిక ప్రజలకు ఇబ్బంది కాకుండా వెంటనే ఆ చెరువు చుట్టు సుందరీకరణ పనులు మొదలు పెట్టి ఇక్కడ నివసించే పేద ప్రజలకు అనువుగా ఓపెన్ జిమ్,వాకింగ్ ట్రాక్స్ పునరుద్దరణ,చిన్న పిల్లల కోసం ఆటల సామాగ్రిని అమర్చగలరని బిఆర్ఎస్ పార్టీ తరపున మేము ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాఘవేందర్ యాదవ్,రాము యాదవ్,శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండ జగదాంబిక మహాకాళి అమ్మవారికి రెండోబోనం,ప్రత్యేక పూజ






**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 29 (సూర్యరేఖ)** ఆషాఢమాస బోనాల సందర్భంగా ఎండోమెంట్ ఈవో వసంత,దేవాలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ చంటిబాబు పాలకవర్గ సభ్యులతో గోల్కొండ శ్రీజగదాంబిక మహాకాళి అమ్మ వారికి అభిషేకం ఆభరణా అలంకరణ,రెండో బోనం నైవేద్యం సమర్పణ గావించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ. జగదాంబికా అమ్మకు రెండో పూజ నేపథ్యంలో గోల్కొండ కోటలో భక్తుల రద్దీ పెరిగిందన్నారు. ఉ.8 గంటల నుంచే భక్తులు బారులు తీరారన్నారు.నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు గోల్కొండకు చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారని అన్నారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ ఛైర్మన్ చంటిబాబు స్పష్టం చేశారు.

**-గోల్కొండ బోనాల ఏర్పాట్లపై శివసత్తులు,భక్తులు అసంతృప్తి..**

గోల్కొండ బోనాల ఉత్సవాలలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశామని చెబుతున్నా భక్తులు మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి బోనాలు ఎత్తుకొని వచ్చే వారి కోసం ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేస్తామని చెప్పినా గోల్కొండలో అవి అమలు కాలేదని శివసత్తులు,భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బోనాలను తీసుకొని వచ్చే శివసత్తుల కోసం ప్రత్యేక లైను ఏర్పాటు చేయాలని అధికారులను వారు కోరారు.

**-గోల్కొండ బోనాల వేడుకల్లో ఆకతాయిల హల్చల్..**

గోల్కొండ బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మ వారి దర్శనానికి వచ్చే భక్తులు మహిళలు యువతులు ఆకతాయిల చేష్టలకు భయాందోళనలకు గురవుతున్నారు.ఆకతాయిలు గ్రూపులు గ్రూపులుగా వచ్చి గొడవలకు దిగుతున్నారని కుటుంబసమేతంగా వచ్చిన వారు భయాందోళనకు గురవుతు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆకతాయిల చేష్టలపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని పోలీస్ అధికారులను కోరుతున్నారు.

## మోటార్లను అపహరించిన యువకుడికి దేహశుద్ధి..

**మూడు గంటల పాటు కట్టేసి దాడిచేసిన గ్రామస్తులు..**



**శివంపేట:జూన్29 (సూర్యరేఖ)**శివంపేట మండలంలోని మగ్ధుంపూర్ గ్రామంలో సంపు మోటార్లను అపహరించి ఇంట్లో పెట్టుకున్న యువకున్ని గుర్తించిన బాధితులు గ్రామం మధ్యలో ఉన్న దసరా జాతీయ జెండాకు తాడుతో మూడు గంటలకు పైగా కట్టేసి ఉంచి దేవి శుద్ధి చేశారు. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివంపేట మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన కనికని పరుషరాం,అతని బావమరిది రామచంద్రం ఇళ్లలోని సంపుపై ఉన్న మోటార్లను శనివారం రాత్రి గుర్తు తెలియని దొంగ అపహరించాడు.వారికి అనుమానం వచ్చి గ్రామానికి చెందిన కాశబోయిన ప్రశాంత్ అనే యువకుడి ఇంటిలో చూడగా రెండు మోటర్లు కనిపించాయి.దీంతో గతంలో కూడా ఓ వృద్ధురాలి మెడలో గుండ్లు చోరీ చేసిన ప్రశాంతును పట్టుకొని గ్రామంలో దసరా రోజు ఎగురవేసిన జాతీయ జెండాకు ప్రశాంతును ఉదయం నుంచి సుమారు మూడు గంటలకు పైగా తాడుతో కట్టి బంధించారు.కర్రలతో ప్రశాంతును చితకబాదారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్నారు.గాయాల గురైన ప్రశాంతును ఆసుపత్రికి తీసుకెళ్లాలని పోలీసులు సూచించారు. ప్రశాంత్ అపహరించిన రెండు మోటార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.తన సంపులోని మోటారును,ఇంటి పక్కన ఉన్న రామచంద్రం మోటారును కూడా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఎత్తు వెళ్ళాడని బాధితురాలు కనుకనీ వరమ్మ ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. నిందితునడు గొల్ల ప్రశాంత్ కూడా గుర్తించి పట్టుకొని రెండు మోటార్లు స్వాధీనం చేశామన్నారు.

## కార్మెల్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..




**మందమర్రి,జూన్29(సూర్యరేఖ)**మందమర్రి పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాల 2000 - 01 సంవత్సరంలో పదోవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఆదివారం పట్టణంలోని పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట చేరి ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 24 సంవత్సరాల విరామం అనంతరం బాల్య మిత్రులందరూ ఒక్క చోట చేరి సందడి చేశారు. విద్యా బుద్ధులు నేర్చుకున్న పాఠశాలలో కలుసుకొని అలనాటి జ్ఞాపకాలతో ఆత్మీయంగా పలకరించుకొని, గత స్మృతులను,పాఠశాలలో చేసిన అల్లరి పనులను స్మరించుకుని సందడి సందడిగా గడిపారు.సుదీర్ఘ విరామం అనంతరం బాల్య మిత్రులు అందరూ ఒకచోట కలవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి పాఠశాల ఆవరణలో కలియ తిరిగి బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు.పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళనంతో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా విద్యాబుద్దులు నేర్పి తమ జీవితాలను మలుపు తిప్పిన గురువులను వేదికపైకి ఆహ్వానించిన విద్యార్థులు,పూలమాలలతో,శాలువాలతో ఘనంగా సత్కరించి,కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నిర్వహించిన సాంస్కృతిక వేడుకలు,నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫాదర్ థామస్,జిజో,శంకర్,కిరణ్, అమర్,సారయ్య,శంకర్,సుగుణ,డి.అమూల్య, ఫాతిమా,పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ ను వీక్షించిన భాజపా నేతలు..



**మంచిర్యాల,జూన్29(సూర్యరేఖ)** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతినెల నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమంలో జైపూర్ మండలం బిజెపి నాయకులు పాల్గొన్నారు.మండలంలోని ఇందారం గ్రామంలో ఆదివారం మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి చేగుంట శ్రీనివాస్ యాదవ్ నివాసంలో మన్ కి బాత్ కార్యక్రమాన్నివీక్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ పాల్గొని ప్రధాని కార్యక్రమాన్ని కార్యకర్తలతో కలిసి వీక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...మన్ కి బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ దేశ ప్రజలను ఉద్దేశించి పలు అంశాలను ప్రస్తావించారన్నారు.దేశాన్ని కంటి వ్యాధి నుండి విముక్తి పొందిన దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని,ఇది దేశంలోని ఆరోగ్య కార్యకర్తలు సాధించిన విజయమన్నారు.ఈనెల 21న దేశవ్యాప్తంగా లక్షలాది మంది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారని,అందులో దివ్యాంగులు పాల్గొనడం గొప్ప విషయమని,యోగా ఎంత శక్తివంతమైన సాధనంగా ఉంటుందో వారు చూపించారని,దేశ విదేశాల్లో యోగా వేడుకలు జరిగాయని ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమంలో గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొరివి సాయికుమార్ పళ్ళ రాజశేఖర్,మీరు రాజేష్,రాచబత్తుల చంద్రమౌళి, రామగిరి రాము గణేష్,శ్రీకాంత్,కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మా భూమి రథయాత్రను విజయవంతం చేద్దాం..



**మంచిర్యాల,జూన్29 (సూర్యరేఖ)** బీసీ,ఎస్సీ ఎస్టీల కన్నీళ్లు తుడిచేందుకు చేపడుతున్న మా భూమి రథయాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని రథయాత్రను విజయవంతం చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు కోరారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ విశారదన్ మహరాజ్ లక్ష కిలోమీటర్ల 'మా భూమి' రథయాత్ర జులై నాలుగో వారంలో మంచిర్యాల జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఇన్చార్జి అన్నెల లక్ష్మణ్ మాట్లాడుతూ. ప్రజలు సమస్యలను రథయాత్రలో వినతిపత్ర రూపంలో డాక్టర్ విశారదన్ మహరాజ్ కు అందించాలని కోరారు.సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ కి పూర్తి సహకారం అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు రామస్వామి నందిపాటి రాజు,రేగుంట రాకేష్, తాళ్లపెల్లి చంద్రశేఖర్ గొడిసెల సురేందర్,అజయ్, ఆసిఫాబాద్ జిల్లా నాయకులు రాజ్ కుమార్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# వాగులో వ్యర్థ జలాలు..



**మేడ్చల్-శామీర్ పేట పెద్ద చెరువు కాలువ..**

**సమీపంలో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు..**

**సెప్టిక్ ట్యాంక్ వాహనాలలో పారిశ్రామిక వ్యర్థ జలాలను వదులుతున్న వైనం..**

**వాగులో వ్యర్థ జలాలను వదులుతున్న వాహనాన్ని పట్టుకున్న పూడూరు గ్రామస్తులు..**

**రూ.5వేల ఫైన్ విధించిన కమిషనర్ చంద్రప్రకాష్ చేపలు చనిపోతున్నాయి..**

**ముదిరాజ్ సంఘం పూడూరు గ్రామ ఉపాధ్యక్షుడు**

**గోపనబోయిన పరమేశ్ ముదిరాజ్**





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 29(సూర్యరేఖ)** మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పారిశ్రామిక వాడలోని వ్యర్థ జలాలను సెప్టిక్ ట్యాంక్ వాహనాలలో నింపి ఎవరికి అనుమానం రాకుండా వాగులలో వదులుతున్నారు.గృహాలలో సెప్టిక్ ట్యాంకులను క్లీనింగ్ చేస్తామంటూ ప్రచారం చేస్తూ పారిశ్రామికవాడలో ఉన్న పరిశ్రమల నుంచి వ్యర్థ జలాలను,ఇళ్లలో నుంచి వ్యర్థ పదార్థాలను రూ.2వేలు నుంచి రూ.3వేలు వరకు క్లీనింగ్ కు వసూలు చేస్తు మేడ్చల్ -శామీర్ పేట పెద్ద చెరువు వాగు సమీపంలో ఉన్న ప్రైవేట్ భూములలో, వాగులో వదిలేస్తున్నారు. మేడ్చల్ మండలంలో సుమారు పది వరకు సెప్టిక్ ట్యాంకులు వాహనాలు ఉండగా అందులో కొన్ని సెప్టిక్ ట్యాంక్ వాహనాలు పారిశ్రామిక వ్యర్థ జలాలతో నిత్యం మేడ్చల్ నుంచి రాజబొల్లారం గ్రామం వరకు తిరుగుతూ ఉన్నాయి. సెప్టిక్ ట్యాంకుల్లో ఉన్నటువంటి వ్యర్థ పదార్థాలను ఎవరైనా తొలగించుకోవాల్సిందే కానీ ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ క్లీనింగ్ కోసం రావల్సిన ట్యాంకర్ల నిర్వాహకులు పారిశ్రామిక వ్యర్థ జలాలను వదిలేస్తున్నారు.ఈ వ్యర్థ జలాలను పూడూరు, రాజబోల్లారం గ్రామ శివారు ప్రాంతాల్లో ఎక్కువగా జరుగుతుంది.సాగునీటి కాలవలు ఎక్కడైతే ఉంటాయో అక్కడ సెప్టిక్ ట్యాంక్ వాహనాలు నిలిపి వాహనంలో ఉన్న వ్యర్థ జలాలను వాగుల పక్కన పైపుల ద్వారా వదిలిపెడుతున్నారు.సెప్టిక్ ట్యాంకర్లో ఉన్నటువంటి పారిశ్రామిక వ్యర్థాలు వదిలి వేయడం వల్ల పర్యావరణం దెబ్బతినడంతో



పాటు దుర్గంధమైన వాసన వెదజల్లుతుంది.దీంతో అటువైపు వెళ్లే వారు ముక్కుమూసుకుని వెళ్లాల్సి వస్తుంది.సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ చేసే కంటే హానికరమైన విషపూరితమైన వ్యర్థాలను ఇష్టాను సారంగా ఎక్కడపడితే అక్కడ వదిలేసి వెళ్లే వారికి డబ్బులు వస్తుండగా ప్రజలకు రోగాలు వస్తున్నాయి. తద్వారా భూగర్భ జలాలు కలుషితం అవడమే కాకుండా విషవాయువులు గాలిలో కులుస్తున్నాయి. దూర ప్రాంతంలోకి సెప్టిక్ ట్యాంకులు తీసుకువెళ్లి వ్యర్థాలు వదిలి వేయవలసి ఉండగా సెప్టిక్ ట్యాంక్ యజమానులు ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారు.ఇలాంటి వారిపై మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ చంద్రప్రకాష్ కేవలం జరిమాన విధించి వదిలేయకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పూడూరు, రాజబోల్లారం,ఘనపూర్ గ్రామాల ప్రజలతో పాటు వాహనదారులు, ప్రయాణికులు అంటున్నారు.

**-టీజీ 11టీ 1833 నంబర్ గల వాహనానికి రూ.5 వేల ఫైన్..**

మేడ్చల్ -శామీర్ పేట్ పెద్ద చెరువుకు వెళ్లే వాగులో పూడూరు శివారు వద్ద శుక్రవారం ఉదయం టీజీ 11టీ1833 అనే నంబర్ గల సెప్టిక్ ట్యాంక్ వాహనం నుంచి తీసుకువచ్చి వ్యర్థ జలాలను వదులుతున్న వాహనాన్ని పూడూరు గ్రామ మత్స్యకారులు పట్టుకున్నారు.అనంతరం మేడ్చల్ పురపాలక శాఖ అధికారులకు,పోలీస్ అధికారులకు,కాలుష్య నియంత్రణ అధికారి రాజేందర్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కాలుష్య నియంత్రణ కంట్రోల్ బోర్డ్ అధికారులు సంఘటన స్థలానికి విచ్చేసి వాగులోని నీటి శాంపిల్స్ సేకరించి సెప్టిక్ ట్యాంక్ వ్యర్థ పదార్థాలుగా నిర్ధారించారు. అనంతరం సమాచారం అందుకున్న కమిషనర్ చంద్ర ప్రకాష్ అక్రమంగా వాగులో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థ పదార్థాలు వదిలిన వారికి రూ.5వేలు జరిమానా విధించారు.

**-చేపలు చనిపోతున్నాయి..**

**-ముదిరాజ్ సంఘం పూడూరు గ్రామ ఉపాధ్యక్షుడు గోపనబోయిన పరమేశ్ ముదిరాజ్**

మండలంలో ముదిరాజ్ కులస్తులు తమ కులవృత్తైన చేపల సాగు విషయంలో అష్టకష్టాలు పడుతుంటే కొందరు స్వార్థపరులు పారిశ్రామిక వ్యర్థాలను సెప్టిక్ ట్యాంక్ వాహనాలలో నింపి మేడ్చల్-శామీర్ పేట పెద్ద చెరువు కాలువలో పారబోస్తున్నారు.రసాయనిక వ్యర్థ జలాల వల్ల చేపలు చనిపోతున్నాయి.చేపల వృత్తిపైనే ఆధారపడిన ముదిరాజ్ కులస్తులు రోడ్డున పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి సదరు వాహన యజమానులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

# కార్మికుల హక్కులను హరించే విధంగా లేబర్ కోడ్ లు

**లేబర్ కోడ్,ల వలన జరిగే నష్టాలను వివరిస్తు బుక్ లెట్..**

**దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయండి..**

**సిఐటియు నాయకులు అల్లి రాజేందర్,సాంబారు వెంకటస్వామి..**

**మందమర్రి,జూన్ 29(సూర్యరేఖ)** కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్ట బద్ధత లేని లేబర్ కోడ్,లను దొంగ చాటుగా అమలు పరుస్తున్న విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన జూలై 9న దేశవ్యాప్త సమ్మెను కోల్ ఇండియాతో పాటు సింగరేణి కార్మికులు విజయవంతం చేయాలని ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్,సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి,లు కోరారు. మందమర్రి, రామకృష్ణాపూర్ యూనియన్ కార్యాలయాలలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ,కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న లేబర్ కోడ్,ల వలన జరిగే నష్టాలను వివరిస్తు కార్మికులను చైతన్యవంతం చేసేందుకు సిఐటియు మందమర్రి బ్రాంచ్ ఆధ్వర్యంలో బుక్ లెట్ ను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ. బొగ్గు గని కార్మికుల హక్కుల కోసం కోల్ వర్కర్స్ ఫెడరేషన్ ఇచ్చిన నిర్ణయం మేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బొగ్గు గని కార్మికులు పాల్గొనీ విజయవంతం చేయాలనీ వారు కోరారు. బిజెపి మోడి ప్రభుత్వం కోవిడ్ ను అడ్డుపెట్టుకొని కార్మికులు ప్రజలెవలు బయటకు రాని సమయంలో పార్లమెంటులో దొంగ చాటుగా కార్మికుల హక్కులను హరించే విధంగా చట్టబద్ధత లేని లేబర్ కోడులను తీసుకువచ్చి ఆమోదం చేసుకున్నారని వాటిని అమలులోకి తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని వారు మండిపడ్డారు.లేబర్ కోడులు అమలు కాకముందే మన పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ కర్ణాటకలతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాలలో పని గంటలను పెంచే విధంగా కేబినెట్లను ఆమోదం చేసుకున్నారని,భవిష్యత్తులో లేబర్ కోడ్, లు అమలు అయితే పనిగంటలను పెంచి కార్మికులను కార్పొరేట్లకు కట్టు బానిసలు చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. సంస్థ



పరిరక్షణ కోసం కార్మిక సంఘాల సిద్ధాంతాలను పక్కనపెట్టి కార్మికుల కోసం చట్టబద్ధమైన హక్కులను కాపాడేందుకు జులై 9న సమ్మె చేయాలని నిర్ణయించడం జరిగిందని కార్మికులందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయడంతో పాటు ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి వడ్లకొండ ఐలయ్య,నాయకులు జడల ప్రవీణ్,బుద్ధ సురేష్,అంగడి రాజ్ కుమార్, పసునూటి శ్రీకాంత్ ధనిశెట్టి సురేష్,నాగవెల్లి శ్రీధర్, పంగ మల్లేష్ తాజుద్దీన్,సయ్యద్ అమీన్ నామని సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌడ సంఘం బోనాలు..

**పోతారాజు విన్యాసాలతో మార్మోగిన శేరిపల్లి గ్రామం**



**టేక్మాల్,జూన్ 29(సూర్యరేఖ)** గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాలు జరుపుకోవడం అనేది తెలంగాణలో ఒక సంప్రదాయ పండగ..ఇందులో భాగంగా టేక్మాల్ మండలం ఎలకుర్తి,శేరిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గౌడ సంఘం ఎల్లమ్మ దేవాలయానికి గ్రామంలో గల గౌడ సంఘం సభ్యులు ఆదివారం ఉదయాన్నే గుడి వద్దకు చేరుకొని అమ్మవారికి అభిషేకం నిర్వహించి,గౌడ దంపతులు పండితుల వేద మంత్రోచరణలతో హెూమాలు నిర్వహించి, యజ్ఞాలు నిర్వహించడం జరిగింది.తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గౌడసంఘం సభ్యులు ఊరి పొలిమేరలోగల పోచమ్మ దేవతకు ముందుగా బోనాలు సమర్పించి తరువాత గౌడ కుల దేవత అయిన ఎల్లమ్మ తల్లికి శివసత్తుల పునకాలతో,పోతారాజుల ఆటలతో డిజె చప్పులతో ఊరంతా పండగవాతావరణం నెలకొంది.గౌడ సంఘం సభ్యులు లోకమంత సుబిక్షంగా ఉండాలని, పాడిపంటలు పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఎల్లమ్మతల్లికి మొక్కులు చెల్లించు కున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నల్లంపల్లి గ్రామంలో సిమెంట్ దిమ్మెలు ఏర్పాటు చేసిన సొసైటీ చైర్మన్ నాగిశెట్టి





**అందోల్,జూన్29(సూర్యరే** రాయికోడ్ మండలం నల్లంపల్లి యాక్స్ రోడ్డు కు ప్రయాణికులకు ఇబ్బందులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్లంపల్లి సొసైటీ చైర్మెన్ నాగిశెట్టి గుర్తించి పెద్దమనసుతో కుర్చోవడానికి సిమెంట్ దిమ్మెలు ఏర్పాటు చేశారు. నల్లంపల్లి బీరప్పస్వామి దేవాలయం మసీదు,చర్చి, అంబేద్కర్ విగ్రహ ఆవరణ,బుమ్ గొండేశ్వర ఆవరణలో సిమెంట్ దిమ్మేలు పెట్టించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. నాగిశెట్టి పటేల్ కుటుంబానికి ఆదేవుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళ సుఖసంతోషాలతో ఎల్లవేళలా చల్లగా చూడాలని గ్రామస్తులు వేడుకున్నారు.

## దమ్ముంటే కాపాడుకో..

## ఎంపీ రఘునందన్‌కు

## మరోసారి బెదిరింపు కాల్స్



హైదరాబాద్: భాజపా ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి బెదిరింపు కాల్స్ వచ్చాయి.'ఆపరేషన్ కగార్' ఆపాలంటూ రెండు వేర్వేరు నంబర్ల నుంచి వ్యక్తులు ఫోన్ చేశారు. ఏపీ మావోయిస్టు కమిటీ ఆదేశాల మేరకు 5 బృందాలు రంగంలోకి దిగాయని వారు తెలిపారు. తమ టీమ్‌లు హైదరాబాద్‌లో ఉన్నాయని.. మరికాసేపట్లో చంపేస్తామని హెచ్చరించారు. దమ్ముంటే కాపాడుకోవాలన్నారు. మా ఫోన్లు ట్రేస్ చేసేందుకు యత్నిస్తున్నారని.. తమ సమాచారం దొరకదని చెప్పారు. ఇంటర్నెట్ కాల్స్ వాడుతున్నామని.. ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమన్నారు. జూన్ 23న ఎంపీకి తొలిసారి బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో ఆయన డీజీపీ, మెదక్, సంగారెడ్డి ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. బెదిరింపుల నేపథ్యంలో రఘునందన్‌రావుకు ప్రభుత్వం ఎస్కార్ట్ వాహనంతో పాటు అదనపు సిబ్బందితో రక్షణ కల్పించింది. రఘునందన్‌రావు రెండురోజుల క్రితం యశోద ఆస్పత్రిలో కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం మళ్లీ బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీంతో రఘునందన్‌రావు మరోసారి ఆస్పత్రి నుంచే పోలీసులకు ఫిర్యాదు చేశారు.




# మంచు విష్ణు కన్నప్ప.. రెండు రోజుల్లో ఎన్ని కోట్లంటే?


మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా థియేటర్లలోకి వచ్చిన కన్నప్ప బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. తొలి రోజే పాజిటివ్ టాక్ రావడంతో వసూళ్లపరంగా రాణిస్తోంది. మొదటి రోజు రూ. 9.35 కోట్ల నికర వసూళ్లు సాధించింది. అయితే రెండో రోజు రూ.7 కోట్లకు పైగా రాబట్టినట్లు తెలుస్తోంది. దీంతో రెండు రోజుల్లో కలిపి ఇండియా వ్యాప్తంగా రూ. 16.35 కోట్ల నెట్ కలెక్షన్స్ వసూలు చేసినట్లు సమాచారం. కాగా.. ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటించారు. కాగా.. ఈ సినిమాకు బాలీవుడ్ డైరెక్టర్ ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే జోరు కొనసాగితే విష్ణు మంచు కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా కన్నప్ప నిలవనుంది. గతంలో మంచు విష్ణు చిత్రాలైన జిన్నా, మోసగాళ్లు సినిమాలకు చాలా తక్కువ వసూళ్లు వచ్చాయి. ఈ సినిమాలో ప్రభాస్ రుద్ర పాత్రలో మెప్పించగా.. మంచు విష్ణు తిన్నడు పాత్రలో ఆకట్టుకున్నారు. ఈ మూవీలో విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కనిపించింది. అంతేకాకుండా మోహన్ బాబు, అర్పిత్ రంకా, బ్రహ్మానందం, బ్రహ్మాజీ, శివ బాలాజీ, కౌశల్ మంద, రాహుల్ మాధవ్, దేవరాజ్, ముఖేష్ రిషి, రఘు బాబు, మధు కీలక పాత్రల్లో నటించారు.

# ఆ సినిమాతో మొదలు కానున్న రవితేజ మల్టీ ప్లెక్స్.. ఫ్యాన్స్ వెయిటింగ్




స్టార్ హీరోలు మల్టీప్లెక్స్ బిజినెస్‌లలోకి వస్తుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఏషియన్ సునీల్ టాలీవుడ్ హీరోలందరితోనూ మల్టీ ప్లెక్సులను కట్టించేస్తున్న నేపథ్యంలో ఆ థియేటర్స్‌కి గిరాకి బాగానే ఉంటుంది. ఏఎంబీతో ఏషియన్ -మహేష్ బాబు ప్రయాణం మొదలైంది. ఆ తరువాత బన్నీతో కలిసి ట్రిబుల్ ఏ థియేటర్ ఏర్పాటు చేశారు. ఈ థియేటర్‌లో కూడా సందడి బాగానే ఉంటుంది. ఇప్పుడు వెంకీమామ, రవితేజలు కూడా మల్టీప్లెక్సులను కట్టించేసుకుంటున్నారు. ఇక విజయ్ దేవరకొండతో ఏవీడీ సినిమాస్ ను నిర్మించగా, దీనికి ప్రేక్షకులు బాగానే వస్తున్నారు. అయితే కొన్ని నెలల క్రితం మాస్ మహారాజా రవితేజతో కలిసి ఏసియన్ సంస్థ ఓ మల్టీప్లెక్స్ నిర్మాణాన్ని ప్రకటించింది. హైదరాబాద్ శివారు వనస్థలిపురం ప్రాంతంలో ఈ మల్టీప్లెక్స్ నిర్మాణం పూర్తి స్థాయిలో ముగింపు దశకు చేరుకుంది. ఇంటీరియర్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, జూలైలో ఈ మల్టీప్లెక్స్‌ను గ్రాండ్‌గా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ ప్రారంభోత్సవాన్ని పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లుతో ప్రారంభించాలని అనుకుంటున్నారట.. ఈ చిత్రం జూలై 24న విడుదల కానుంది. అదే రోజున రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావలసి ఉంది. ఈ మల్టీప్లెక్స్‌ను అత్యాధునిక సాంకేతికతతో రూపొందించారు. 57 అడుగుల వెడల్పుతో భారీ స్క్రీన్, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్, సినిమా ప్రేమికులకు కొత్త అనుభూతిని అందించే విధంగా సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.ఇప్పటికే టెస్టింగ్ ప్రక్రియ పలు దఫాలు పూర్తయినట్టు తెలుస్తుంది. త్వరలో టాలీవుడ్ ప్రముఖులతో గ్రాండ్ ఓపెనింగ్ నిర్వహించబోతున్నట్లు టాక్ నడుస్తుంది.. ఇటీవల మల్టీప్లెక్స్‌లకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో, రవితేజ మల్టీప్లెక్స్‌కు కూడా ప్రేక్షకాదరణ బాగానే ఉంటుందని భావిస్తున్నారు. మొత్తానికి జూలైలో రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం, హరి హర వీరమల్లు విడుదల.. ఈ రెండూ కలిపి టాలీవుడ్ ప్రేక్షకులకు ఓ స్పెషల్ ఫీస్ట్‌గా మారనుంది.

# ఓటీటీలో దూసుకెళ్తున్న తెలుగు క్రైమ్ డ్రామా!




చిన్న సినిమాలో ఓటీటీలో దూసుకెళ్తున్నాయి. థియేటర్స్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయినా.. ఓటీటీలో మాత్ర సూపర్ హిట్‌గా నిలుస్తున్నాయి. ఆ లిస్ట్‌లోకి ఇప్పుడు 23 మూవీ కూడా చేరింది. మల్లేశం'ఫేం రాజ్ రాచకొండ దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ డ్రామా మే 16న థియేటర్స్‌లో విడుదలై ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఇక రీసెంట్‌గా ఓటీటీలో విడుదలై మంచి వ్యూస్‌తో దూసుకెళ్తోంది. ఒకేసారి మూడు ఓటీటీల్లో ఈ చిత్రం ప్రీమియర్ అవుతోంది. అమెజాన్ ప్రైమ్‌తో పాటు ఆహా, ఈటీవీ విన్‌లోనూ ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం ట్రెండింగ్‌లో ఉంది. అలాగే ఆహాలో ట్రెండింగ్ అవుతున్న టాప్ 10 సినిమాలో టాప్ 2 ప్లేస్‌లో ఈ చిత్రం ఉంది. 23 విషయానికొస్తే..1991లో చిలకలూరిపేటలో జరిగిన బస్సు దహనం సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. సాగర్(తేజ) ఓ పల్లెటూరిలో ఉంటాడు. లోన్ తీసుకుని ఇడ్లీ బండి పెట్టుకోవాలనేది కోరిక. కానీ అప్పు దొరకదు. పొగాకు కూలీ సుశీల(తన్మయి)ని ప్రేమిస్తుంటాడు. పెళ్లి కాకుండానే ఈమెకు ప్రెగ్నెన్సీ వస్తుంది. ఆమెని పెళ్లి చేసుకుని ప్రశాంతంగా జీవించాలంటే డబ్బు కావాలి. దీంతో తన ఫ్రెండ్ దాస్‌తో కలిసి బస్సు దోపిడీ చేయాలని అనుకుంటాడు. కానీ అది అమలు చేసే క్రమంలో ప్రయాణికులు తిరగబడతారు. అనుకోకుండా నిప్పంటుకుని 23 మంది సజీవ దహనం అయిపోతారు. తర్వాత ఏమైంది? కోర్టు ఏం తీర్పు ఇచ్చిందనేదే మిగతా స్టోరీ.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ జోరు.. అన్నపూర్ణ స్టూడియోస్‌లో పవన్ కళ్యాణ్!

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' గబ్బర్‌సింగ్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుంటడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాలకు విరామం ఇచ్చి సినిమాలను కంప్లీట్ చేస్తున్నాడు. ఇప్పటికే హరిహర వీరమల్లు, ఓజీ సినిమా షూటింగ్‌లను కంప్లీట్ చేసిన పవన్ ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్‌ని కూడా పూర్తి చేస్తున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి ప్రస్తుతం ఒక అప్‌డేట్ వైరలవుతుంది. ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నట్లు సమాచారం. పలు కీలక సన్నివేశాలను పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్నాడు హరీశ్ శంకర్. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన యువ నటి శ్రీలీల సందడి చేయనుంది. ఈ సినిమాకు దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. సాక్షి వైద్య, అశుతోష్ రానా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్ ఈ భారీ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.



# ఫ్యాన్స్‌కు రష్మిక అదిరిపోయే ఆఫర్.. ఆ ఒక్కపని చేస్తే కలుస్తానంటూ పోస్ట్



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న వరుస విజయాలతో దూసుకుపోతుంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో తోప్ హీరోయిన్ గా మారిపోయింది. చలో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన రష్మిక తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత గీతగోవిందం సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇలా వరుసగా సినిమాలు చేస్తున్న క్రమంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే అవకాశం అందుకుంది. మహేష్ అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన సరిలేరు నీకెవ్వరూ సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. ఆతర్వాత పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయ్యింది. కేవలం తెలుగులోనే కాదు తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసి సక్సెస్ అయ్యింది రష్మిక.ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయింది ఈ చిన్నది. రీసెంట్ గా కుబేర సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.. ఈ నేషనల్ క్రష్. అయితే రష్మికాకు ఉన్న ఫ్యాన్ బేస్ గురించి ప్రేత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రష్మికకు డై హార్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. అయితే రష్మికాను కలవాలని చాలా మంది అభిమానులు ఎదురుచూస్తుంటారు. తాజాగా తనను కలవడానికి ఓ క్రేజీ అఫర్ ఇచ్చింది రష్మిక. నేనే నేరుగా మీ వద్దకు వచ్చి కలుస్తాను అని చెబుతుంది ఈ చిన్నది. తాను వచ్చి కలవాలంటే తాను చెప్పిన పని చేయాలి అని అంటుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,